Title Code:T/TG/2024/0625/0392/884


# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10

మంగళవారం, ఆగస్టు 26, 2025



## ఉత్తరాఖండ్‌లో మరోసారి క్లౌడ్ బరస్ట్



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌ను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. తాజాగా చమోలి, రుద్రప్రయాగ్ జిల్లాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవించింది. వాతావరణశాఖ నుంచి సమాచారం అందుకోగానే ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి అధికారులను అప్రమత్తం చేశారు. ఈ విషయాన్ని 'ఎక్స్'లో తెలియజేస్తూ, బాధిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ప్రారంభించామని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో స్థానిక అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నానని, సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించేలా విపత్తు కార్యదర్శి, జిల్లా మేజిస్ట్రేట్‌లకు అవసరమైన సూచనలు జారీ చేసినట్లు సీఎం ధామి తెలిపారు.

# జలవలయంలో రాష్ట్రం

**నీట మునిగిన కామారెడ్డి నగరం.. కామారెడ్డి జిల్లాలో కుంభవృష్టి.. అర్గొండలో 43.35 సెం.మీ అత్యధిక వర్షపాతం**



- 11 మండలాల్లో 30 సెం.మీ. నుంచి 43 సెం.మీ. దాకా నమోదు
- భారీ వర్షాలతో మెదక్, సిద్దిపేట, సిరిసిల్ల తదితర జిల్లాలు అతలాకుతలం
- పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు..అలుగు పారుతున్న చెరువులు
- వరదలు, వర్షాలతో ముగ్గురు మృతి, ఆరుగురు గల్లంతు
- జల దిగ్బంధంలో గ్రామాలు.. వందలాది మందిని కాపాడిన సహాయక బృందాలు
- రహదారులను ముంచెత్తిన భారీ వరద..ముంపులో జాతీయ రహదారులు
- కశ్మీర్ టు కన్యాకుమారి ఎన్‌హెచ్ 44కు కోతలు..రాకపోకలకు అంతరాయం
- పలుచోట్ల కొట్టుకుపోయిన రైల్వే ట్రాక్‌లు.. నిలిచిపోయిన రైళ్లు
- అధికారులతో సీఎం రేవంత్ సమీక్ష.. ముంపు ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- సహాయక చర్యల్లో కేంద్రమంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్ : ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్టుగా కురిసిన కుంభవృష్టి కామారెడ్డి జిల్లాలో బీభత్సం సృష్టించింది. జల ప్రళయాన్ని తలపిస్తూ.. బుధవారం కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం అర్గొండలో 24 గంటల్లో 43.35 సెంటీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. 2023 జూలైలో ములుగు జిల్లా వెంకటాపూర్‌లో కురిసిన 64.9 సెంటీమీటర్ల తర్వాత ఇదే అత్యధిక వర్షపాతం కావడం గమనార్హం. అటు మెదక్, నిర్మల్ జిల్లాలను కూడా వాన ముంచెత్తింది. సిద్దిపేట, సిరిసిల్ల, ములుగు, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలను సైతం భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. దీంతో జన జీవనం స్తంభించిపోయింది. కన్యాకుమారి - కశ్మీర్ నేషనల్ హైవే 44 సహా పలుచోట్ల ప్రధాన రహదారులు కోతకు గురికావడం, అనేకచోట్ల వంతెనలు, కాజ్‌వే లు కొట్టుకు పోవడంతో పట్టణాలు, గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వేలాది ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. వందేళ్ల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టును వరద ముంచెత్తగా డ్యామ్‌కు ఒకవైపు గుంత పడటంతో ఒకదశలో ప్రాజెక్టు తెగిపోతుందేమోనన్న భయాందోళనలు వ్యక్తం అయ్యాయి. ముందుజాగ్రత్తగా మూడు గ్రామాలను ఖాళీ చేయించి పునరావాస కేంద్రాలకు తరలించారు. మరోవైపు ఎన్నడూ లేనివిధంగా ఎగువ మానేరు ఉగ్రరూపం దాల్చింది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. రైల్వే ట్రాక్‌లు సైతం కోతకు గురి కావడంతో పట్టాలు వరదలో తేలుతున్నట్టుగా కన్పించాయి. వర్షాలతో రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురు మరణించగా, ఆరుగురు గల్లంతయ్యారు. రాష్ట్రంలో వర్షాలు వరదల పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లాల అధికారులతో సమీక్షించారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలను పరిశీలించారు. కుండపోతగా కురిసిన వర్షంతో కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. కామారెడ్డి పట్టణం చిగురుటాకులా వణికిపోయింది. కాలనీల్లో ఇళ్లు నీట మునిగాయి. బుధవారం ఉదయం 8.30 గంటల నుంచి గురువారం ఉదయం 8.30 గంటల వరకు 24 గంటల్లో జిల్లాలోని 11 మండలాల్లో 30 సెం.మీ. నుంచి 43 సెం.మీ. దాకా వర్షపాతం నమోదైనట్టు అధికారులు తెలిపారు. వేలాది మంది వరద ముంపుబారిన పడ్డారు. జాతీయ రహదారులతో పాటు జిల్లా రహదారులు, గ్రామీణ రహదారులు, వంతెనలు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా, ఒకరు గల్లంతయ్యారు. రాజంపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీలో గోడ కూలి ఇప్పకాయల పల్లె దవాఖాన వైద్యుడు వినయ్ (28) ప్రాణాలు కోల్పోయాడు. బుధవారం పొలం వద్దకు వెళ్లిన బీబీపేట మండలం జనగామకు చెందిన రైతు రాజిరెడ్డి (63) ఎడ్లకట్టవాగులో గల్లంతయ్యాడు. గురువారం ఆయన మృతదేహాన్ని గుర్తించారు. బీబీ పేట మండలం సంగమేశ్వర్ గ్రామానికి చెందిన బాలరాజు వరదలో గల్లంతవగా ఆయన ఆచూకీ దొరకలేదు. జిల్లాలోని బీబీ పేట చెరువుకు గండిపడింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో రెండు ఎన్‌డీఆర్‌ఎఫ్, ఆరు ఎస్‌డీఆర్‌ఎస్ బృందాలు 25 చోట్ల రెస్క్యూ చేసి 775 మందిని కాపాడారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మెతుకుసీమ కకావికలమైంది. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అతిభారీ వర్షాలు

(మిగతా 2వ పేజీలో)



# గోదావరి మళ్లీ ఉగ్రరూపం

- ఉపనదులకూపోటెత్తిన వరద.. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు2 లక్షల క్యూసెక్కుల వరద
- ఎల్లంపల్లికి 6 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- రేపు మేడిగడ్డ బరాజ్‌కు 9.5లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద
- జైక్వాడ్ నుంచి ధవళేశ్వరం బరాజ్ వరకు అన్ని ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేత



హైదరాబాద్: గోదావరి నది మళ్లీ ఉగ్రరూపం దాల్చింది. పరీవాహక ప్రాంతాల్లో మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రధాన ఉపనదులైన మంజీర, మానేరు, పెన్‌గంగా, వార్ధా, వెయిన్‌గంగా, ప్రాణహిత, ఇంద్రావతి, శబరితోపాటు గోదావరి నది ఎగువ, మధ్య, దిగువ పాయలు భీకరంగా ప్రవహిస్తున్నాయి. దీంతో పరీవాహకంలోని అన్ని ప్రాజెక్టులకు గంటగంటకూ

(మిగతా 2వ పేజీలో)



# సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫలం: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు, వరదలు సంభవిస్తున్నా ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యల్లో ప్రభుత్వం విఫల మైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు విమర్శించారు. సహాయక చర్యల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని.. బాధితులకు అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన గురువా రం పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వ హించి జిల్లాలవారీగా వరద నష్టంపై ఆరా తీశారు. జనజీవనం అస్తవ్యస్తంపై కేసీఆర్ ఆందోళన భారీ వర్షాలు, వరదలతో రాష్ట్ర ప్రజలకు ఇబ్బందులు కలగడం, జనజీవనం అస్తవ్యస్తం కావడంపై మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. వరదలతో ఇళ్లు నీట మునిగి, రోడ్లు తెగిపోయి రవాణా వ్యవస్థ అతలాకుతలం కావడంపై దిగ్భ్రాంతి చెందారు. వరద ప్రభావిత ప్రాంతాలకు చెందిన పార్టీ నేతలతో గురువారం ఫోన్‌లో మాట్లాడారు. తమ వంతుగా పార్టీ శ్రేణులు సహాయక చర్యలు చేపట్టేలా చూడాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

# యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

- వరదలతో దెబ్బతిన్న రోడ్లు, చెరువులను పునరుద్ధరించాలి
- అందుకోసం వెంటనే అంచనాలు తయారు చేయండి
- మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించండి
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- మెదక్, కామారెడ్డి జిల్లాల వరద ప్రాంతాల్లో ఏరియల్ సర్వే
- వరదలపై హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమీక్ష



వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
శుక్రవారం,
ఆగస్టు 29, 2025

# జలవలయంలో రాష్ట్రం



నమోదయ్యాయి. ముఖ్యంగా హవేలీ ఘన్‌పూర్ మండలంలో వర్షం బీభత్సం సృష్టించింది. మెదక్ నుంచి రాజుపేట వైపు వెళ్తున్న ఓ ఆటో గంగమ్మ వాగులో కొట్టుకుపోవడంతో ఇందులో ప్రయాణిస్తున్న రాజుపేటకు చెందిన బెస్త సత్యనారాయణ మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన యాదగౌడ్ ఆచూకీ ఇంకా లభించలేదు. వాస్తవానికి వీరిద్దరు వాగులో ఉన్న ఓ చెట్టుపైకి ఎక్కి ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నం చేశారు. అయితే వరద ఉధృతికి వీరు కొట్టుకుపోయారు. మరోవైపు ఇదే మండలంలోని నక్కవాగులో ఓ కారు కొట్టుకుపోయింది. అందులో ఉన్న నరేందర్‌గౌడ్ ఓ పొదను పట్టుకుని 100కు ఫోన్ ద్వారా లొకేషన్ పంపడంతో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. గంగమ్మ వాగుపై రాజుపేట బ్రిడ్జిపై 8 మంది చిక్కుకుపోగా, వీరిని కూడా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి.

దూప్‌సింగ్ తండాను వరద నీరు ముంచెత్తింది. నిజాంపేట మండలం చల్మెడలోని సోమయ్య చెరువు, బ్రాహ్మణ చెరువు నిండిపోయి గ్రామాలను ముంచెత్తే ప్రమాదం ఉండటంతో చెరువు కట్టకు గండి పెట్టి నీటిని దిగువకు వదిలేశారు. కొల్చారం మండలంలోని తుక్కాపూర్‌లో కాలకృత్యాలు తీర్చుకునేందుకు బయటకు వెళ్లిన టేక్మాల్ మల్లప్ప భార్య ప్రమీల మంజీర నదిలో గల్లంతయ్యింది. గురువారం మధ్యాహ్నం వరకు అందిన వివరాల ప్రకారం..జిల్లాలో 49 రోడ్లు తెగిపోయాయి. 24 కాజ్‌వేలు, కల్వర్టులు కూలిపోయాయి. 21 బ్రిడ్జిలు దెబ్బతిన్నాయి. 22 చెరువులకు గండ్లు పడ్డాయి. మెదక్, రామాయంపేట పట్టణాలతో పాటు, పలు గ్రామాల్లో 20 కాలనీల్లోని ఇళ్లలోకి వరద నీరు చేరింది. 6,341 ఎకరాల్లో పంటలు నీట మునిగాయి.

### జలదిగ్బంధంలో రామాయంపేట

రామాయంపేటలో రెండురోజుల్లో 20 సెం.మీ వరకు వర్షం కురిసింది. పట్టణంలోని శ్రీనగర్‌కాలనీ, అక్కలగల్లి, బీసీ కాలనీ ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రామాయంపేట - కామారెడ్డి- సిద్దిపేట మార్గంలో వరద నీరు చేరడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ఎస్సీ మహిళా డిగ్రీ కాలేజీ హాస్టల్లో నీరు చేరడంతో 50 మంది విద్యార్థినులను తాళ్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ పర్యటించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏరియల్ సర్వే నిర్వహించారు.

### రైతులు, ఇటుక బట్టీ కార్మికుల రెస్క్యూ

మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కురుస్తున్న భారీవర్షాలతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టుకు బుధవారం వరద పోటెత్తింది. రికార్డు స్థాయిలో వచ్చిన నీటితో మానేరు పరవళ్లు తొక్కుతోంది. దిగువన ఉన్న పరీవాహక వాగులో ఒక రైతు గల్లంతు కాగా.. ఐదుగురు రైతులు, ఇద్దరు ఇటుక బట్టీ కార్మికులు ప్రవాహంలో చిక్కుకున్నారు. గురువారం భారత వైమానిక దళ హెలికాప్టర్ సాయంతో రైతులను, కార్మికులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. గేదెల కోసం వెళ్లిన గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన పంపుకాడి నాగయ్య అనే రైతు వరదలో గల్లంతయ్యాడు. నర్మాలకు చెందిన పలువురు రైతులు పశువులను తోలుకెళ్లి వాగులో చిక్కుకుపోయారు. అదే ప్రాంతంలో ఉన్న ఇటుకబట్టీలో పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన ఇద్దరు కార్మికులు అక్కడే ఉండిపోయారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ బీ గీతే వరదలో చిక్కుకుపోయిన వారికి డ్రోన్‌ల ద్వారా ఆహార పదార్థాలు పంపించారు.

### బండి సంజయ్ చొరవ

కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో భారత వైమానిక దళానికి చెందిన హెలీకాప్టర్ సాయంతో రైతులను, కార్మికులను ఒడ్డుకు చేర్చారు. గురువారం సంఘటన స్థలానికి చేరుకున్న సంజయ్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి రైతులతో మాట్లాడారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ ఎగువ మానేరుకు వచ్చి వరద ఉధృతిని పరిశీలించారు. మధ్యాహ్నం ఆర్మీ హెలీకాప్టర్లు బాధితులను రక్షించేంతవరకు ఆయన ఘటనాస్థలంలోనే ఉండటం గమనార్హం. కాగా వరదలో గల్లంతైన నర్మాలకు చెందిన పంపుకాడి నాగయ్య నివాసానికి సంజయ్ వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. నాగం కుమారుడు సాయికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు.

### నీటమునిగిన నిర్మల్

నిర్మల్ జిల్లాలో బుధవారం మధ్యాహ్నం నుంచి గురువారం ఉదయం వరకు భారీ నుంచి అతిభారీ వర్షం కురిసింది. నిర్మల్ పట్టణంలో పలు కాలనీలు నీటమునిగాయి. జిల్లాలోని లక్ష్మణచాంద మండలంలో మునిపల్లి శివారులోని గోదావరి కుర్రులో చిక్కుకుపోయిన పశువుల కాపరి శంకర్‌ను ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ప్రాణాలకు తెగించి కాపాడారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామం వద్ద రోడ్డు మీదుగా ఉధృతంగా వరద నీరు ప్రవహించడంతో సుమారు 24 గంటల పాటు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

### తెగిన ఎన్‌హెచ్- 44..

కశ్మీర్ టూ కన్యాకుమారి ఎన్‌హెచ్-44 పై పలుచోట్ల రోడ్డు, వంతెనలు తెగిపోవడంతో జాతీయ రహదారిపై బుధ, గురువారాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ జిల్లా నార్సింగి వద్ద వరద 44వ నంబర్ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. దీంతో హైదరాబాద్ - నిజామాబాద్ మార్గంలో పలుచోట్ల వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ - సిద్దిపేట రహదారిపై నిజాంపేట వద్ద ఉన్న బ్రిడ్జి కొట్టుకుపోయింది. దీంతో ఈ రూట్లో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. మెదక్ నుంచి ఎల్లారెడ్డి, బాన్సువాడ రహదారిపై పోచారం ప్రాజెక్టు పొంగి ప్రవహించడంతో వంతెన దెబ్బతిని రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లా భిక్కనూరు టోల్‌ప్లాజా వద్ద జాతీయ రహదారిపై భారీగా వరద నీరు పారడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు కామారెడ్డి-భిక్కనూరు మండలాల సరిహద్దులో జంగంపల్లి వద్ద జాతీయ రహదారిపైకి భారీగా వచ్చిన వరద నీటితో రోడ్డు కోతకు గురైంది. సదాశివనగర్ మండలం కల్వరాల వద్ద కూడా ఎన్‌హెచ్ 44 కోతకు గురైంది. టేక్రియల్ వంతెన కోతకు గురైంది. హైదరాబాద్-నిజామాబాద్ ఆర్టీసీ సర్వీసులు నిలిచిపోయాయి.

### కొట్టుకుపోయిన రైల్వే లైన్లు

సికింద్రాబాద్-నిజామాబాద్ రైల్వే లైనుపై పలు చోట్ల మట్టికొట్టుకుపోయి ట్రాక్‌లు గాలిలో వేలాడడంతో రైళ్లను రద్దు చేశారు. మెదక్ జిల్లా శమ్‌నాపూర్ దేవుని చెరువు నీళ్ల ధాటికి రైల్వే ట్రాక్ కోతకు గురైంది. దీంతో అక్కన్నపేట - మెదక్ మార్గంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. కామారెడ్డి జిల్లా తలమడ్ల సమీపంలో కూడా ట్రాక్ కోతకు గురికావడంతో సికింద్రాబాద్- మన్మార్డ్ మా ర్గంలో రైళ్లు నిలిచిపోయాయి. ఈ రూట్లో రైళ్లు పునరుద్ధరించాలంటే రెండు రోజులైనా పట్టే అవకాశాలున్నాయని అంటున్నారు.

### భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో..

భూపాలపల్లి జిల్లా ఎగువనుంచి వరద నీరు వస్తుందటంతో మోరంచ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. మహాముత్తారం మండలంలోని పెగడపల్లి, కేశవపూర్ మధ్య గల పెద్దవాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. బ మల్హార్ మండలంలోని తాడిచర్ల ఓపెన్‌కాస్ట్‌లో 6 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, భూపాలపల్లి ఏరియాలో మంగళవారం, బుధవారం కురిసిన వర్షానికి ఓపెన్‌కాస్ట్ 2,3 ప్రాజెక్టుల్లో 20 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం వాటిల్లినట్లు సింగరేణి అధికారులు వెల్లడించారు. ములుగు జిల్లా మొండ్యాల తోగు వద్ద జాతీయ రహదారి వరద తాకిడికి భారీగా కోతకు గురైంది. ఊరట్టం తూ ముల వాగు వరద తాకిడికి బ్రిడ్జి సమీపంలో రోడ్యాం వద్ద సీసీ రోడ్డు కోతకు గురైంది. రంగాపూర్ పెద్ద చెరువు కట్ట తెగిపోయింది.

### జల దిగ్బంధంలో సిద్దిపేట

రెండు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలతో సిద్దిపేట జిల్లా కేంద్రం జలదిగ్బంధంలో చిక్కుకుపోయింది. ఎగువ నుంచి కోమటి చెరువుకు వరద నీరు చేరడంతో పొంగి పొర్లుతోంది. దీంతో పట్టణంలోని శ్రీనగర్ కాలనీ, హరిప్రియానగర్, శ్రీనివాసనగర్, సీతారామంజనేయ థియేటర్ జలమయంగా మారాయి. హరిప్రియానగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వరద నీరు చేరడంతో..వరద ప్రవాహంలోనే రోగులను స్ట్రెచర్‌పై మరో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గజ్వేల్‌లోని లక్ష్మీప్రసన్న కాలనీ, ఎలైట్ ప్రజ్వల్ కాలనీ కూడా నీట మునిగాయి. కూడవెల్లి వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. గజ్వేల్-దుబ్బాక మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. గజ్వేల్ పట్టణంలోని ఎర్రకుంట పొంగి పొర్లుతుండటంతో వరద నీరంతా తూప్రాన్ రోడ్డు వై జంక్షన్ వద్ద నిలిచి 33/11 కేవీ సబ్ స్టేషన్ జలమయంగా మారింది. వరద ముంపులో చిక్కుకున్న సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట-భూంపల్లి మండలం చిన్ననిజాంపేట గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు 22 గంటల పాటు బిక్కుబిక్కుమంటూ గడిపారు. అనంతరం ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బంది పడవ ద్వారా వారిని ఒడ్డుకు చేర్చారు.

### పోచారం ప్రాజెక్టుకు తప్పిన ముప్పు

కామారెడ్డి జిల్లాలోని పోచారం ప్రాజెక్టుకు భారీ ముప్పు తప్పింది. భారీ వర్షాలతో ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. దీంతో ప్రాజెక్టు పైభాగం నుంచి నీరు పడడంతో స్ట్రక్చర్‌కు ఒకచోట గొయ్యి ఏర్పడింది. ప్రాజెక్టు తెగిపోయినట్టేనని అందరూ భావించారు. కానీ వరద తీవ్రత తగ్గడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

### రైలుకు ఎదురెళ్లి నిలిపేసిన గ్యాంగ్‌మన్

గ్యాంగ్‌మన్ అప్రమత్తతతో పెద్ద రైలు ప్రమాదం తప్పింది. కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో బుధవారం కురిసిన భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలంలోని రామేశ్వర్‌పల్లి-తిప్పాపూర్ మధ్య 528 మైలురాయి వద్ద రైల్వే ట్రాక్ కింద ఉన్న మట్టికట్ట 50 గజాల మేర కొట్టుకుపోయింది. దీంతో రైలు పట్టాలు గాల్లో వేలాడుతున్నాయి. గ్యాంగ్‌మన్ రమేష్ దీన్ని గమనించి అప్రమత్తమయ్యాడు. భిక్కనూరు నుంచి వస్తున్న కాచిగూడ-పెద్దపల్లి ప్యాసింజర్ రైలుకు ఎదురుగా వెళ్లి అది ఆగిపోయేలా చూశాడు. ట్రాక్ కొట్టుకుపోయిన విషయాన్ని లోకో పైలట్‌కు తెలియజేయడంతో ఆయన స్టేషన్ మాస్టర్ భానుశేఖర్‌కు సమాచారం అందించారు. ఆయన ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడంతో వారు వెంటనే సికింద్రాబాద్-నిజామాబాద్ మార్గంలో ప్రయాణించే పలు రైళ్లను రద్దు చేసి, కొన్ని రైళ్లను వేరే మార్గంలోకి మళ్లించారు. కాచిగూడ-పెద్దపల్లి ప్యాసింజర్ రైలులో 167 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరగకుండా వీరిని కాపాడిన గ్యాంగ్‌మన్ రమేష్‌ను డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్, ప్రయాణికులు అభినందించారు.

# గోదావరి మళ్లీ ఉగ్రరూపం

భీకర వరద పోటెత్తడంతో అప్రమత్తత ప్రకటించారు. మహారాష్ట్రలోని జైక్వాడ్ ప్రాజెక్టు నుంచి ఏపీలోని ధవళేశ్వరం బరాజ్ వరకు పరీవాహకంలోని అన్ని ప్రాజెక్టుల గేట్లు పైకి ఎత్తారు. భద్రాచలం వద్ద గోదావరిలో 7.45 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో నీటిమట్టం 38.6 అడుగులకు చేరుకుంది. ప్ర వాహం 9.32 లక్షల క్యూసెక్కులకు చేరితే తొలి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తారు. మంజీరపై ఉన్న సింగూరు ప్రాజెక్టుకు 44,650 క్యూసెక్కుల వరద వస్తుండగా, 18.32 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ వచ్చిన నీటిని వచ్చినట్టే దిగువకు విడుదల చేస్తున్నారు. దిగువన ఉన్న నిజాంసాగర్ గరిష్ట సామర్థ్యం 17.8 టీఎంసీలు కాగా, 1.81లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 16.14 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 27 గేట్లు పైకెత్తి 2.2 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలు కాగా, ప్రాజెక్టుకు 3.2 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండడంతో 67.05 టీఎంసీల నిల్వలను కొనసాగిస్తూ 39 గేట్లు పైకెత్తి 3.55 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఈ నెల 30న శ్రీరాంసాగర్‌కు గరిష్టంగా 3.7లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తనుందని అంచనా వేశారు. కడెం ప్రాజెక్టు సామర్థ్యం 4.7 టీఎంసీలు కాగా, 66,605 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 3.78 టీఎంసీల నిల్వ కొనసాగిస్తూ, 62,407 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. స్వర్ణ ప్రాజెక్టులోకి 5,700 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండటంతో అదేస్థాయిలో రెండుగేట్ల ద్వారా నీటిని వదులుతున్నారు. భైంసాలోని గడ్డెన్నవాగు ప్రాజెక్టులోకి 17,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండటంతో మూడుగేట్ల ద్వారా 18,500 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. దిగువన ఉన్న ఎల్లంపల్లి నిల్వ సామర్థ్యం 20.18 టీఎంసీలు కాగా 5.14 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తడంతో 14.63 టీఎంసీల నిల్వను కొనసాగిస్తూ 38 గేట్లు పైకెత్తి 5.9 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు సోమవారం రాత్రి నాటికి 9 లక్షల క్యూసెక్కులకు వరద పెరుగుతుందని అంచనా వేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన సుందిళ్ల బరాజ్‌కు 8.36 లక్షలు, అన్నారం బరాజ్‌కు 6.19 లక్షలు, మేడిగడ్డ బరాజ్‌కు 5.52 లక్షల క్యూసెక్కులతోపాటు సమ్మక్క బరాజ్‌కు 5.13 లక్షలు, సీతమ్మసాగర్ బరాజ్‌కు 7.02 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, వచ్చిన వరదను వచ్చినట్టు కిందకు విడుదల చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్‌కు శనివారం నాటికి గరిష్టంగా 9.48 లక్షల క్యూసెక్కుల వరద రానుందని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో భద్రాచలం వద్ద గోదావరిలో నీటిమట్టం మంగళ, బుధవారాల్లో అత్యంత ప్రమాదకర స్థాయికి పెరగనున్నట్టు అంచనా వేస్తున్నారు.

### మిడ్‌మానేరు గేట్లు ఎత్తివేత..

భారీ వర్షాలతో మానేరు నది పోటెత్తింది. దీంతో మిడ్‌మానేరు రిజర్వాయర్‌కు మానేరు నుంచి 45,565 క్యూసెక్కులు, శ్రీరాంసాగర్ నుంచి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా మరో 12,000 క్యూసెక్కులు కలిపి మొత్తం 57,566 క్యూసెక్కులు వచ్చి మిడ్‌మానేరులో కలుస్తుండడంతో జలాశయ 17 గేట్లను పైకెత్తి 47,850 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో దిగువ మానేరు జలాశయానికి వరద ప్రవాహం 56,944 క్యూసెక్కులకు పెరిగింది. జలాశయం నిల్వ సామర్థ్యం 24.07 టీఎంసీలు కాగా ప్రస్తుతం 16.97 టీఎంసీలకు నిల్వలు చేరాయి. మంగళవారం ఉదయం నాటికి జలాశయం పూర్తిగా నిండొచ్చు.

### సాగర్‌కు పెరిగిన వరద .. 26 గేట్ల ద్వారా కృష్ణమ్మ పరవళ్లు

నాగార్జునసాగర్/డిండి: సాగర్ జలాశయానికి 3,18,791 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, 26 క్రస్ట్ గేట్లు, విద్యుదుత్పాదనతో దిగువ కృష్ణానదిలోకి 2,35,058 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. వర్షాలు కురుస్తుండడంతో ఆయకట్టుకు నీటి అవసరాలు తగ్గాయి. దీంతో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదలను నిలిపివేశారు. అవసరమైన సమయంలో మళ్లీ నీటిని విడుదల చేయనున్నట్టు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

### అలుగు పారుతున్న డిండి ప్రాజెక్టు

డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టులోకి వరద మరింత పెరిగింది. ఈ నెల 14 నుంచి ప్రాజెక్టు అలుగుపోస్తున్న విషయం తెలిసిందే. అయితే గురువారం నుంచి ప్రాజెక్టులోకి 10,202 క్యూసెక్కుల నీరు వస్తుండడంతో అలుగు నుంచి నీటి విడుదల కూడా పెరిగింది. డిండి ప్రాజెక్టు అందాలను చూడటానికి పర్యాటకులు అధిక సంఖ్యలో వస్తున్నారు.

# యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

## వరదలతో దెబ్బతిన్న రోడ్లు, చెరువులను పునరుద్ధరించాలి

హైదరాబాద్ : భారీ వర్షాలు, వరదలతో దెబ్బతిన్న చెరువులు, కాల్వలు, రహదారులు, ఇతర మౌలిక సదుపాయాలకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. తక్షణ మే అంచనాలు తయారు చేసి అత్యవసర నిధులతో పనులు చేపట్టాలని సూచించారు. వరదల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి గురువారం వరదలతో అతలాకుతలమైన కామారెడ్డి, మెదక్ జిల్లాల్లో హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. భారీ వర్షాలతో బుధ, గురువారాల్లో పోటెత్తిన వరదలతో కామారెడ్డి, మెదక్ జిల్లాలో అపార నష్టం వాటిల్లిందని సీఎంకు రెండు జిల్లాల కలెక్టర్లు నివేదించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద హెలికాప్టర్ దిగి వరదల పరిస్థితిపై సమీక్షించారు. అనంతరం నిజాంసాగర్, పోచారం ప్రాజెక్టులను ఏరియల్ సర్వే నిర్వహించారు. కామారెడ్డిలో హెలికాప్టర్ దిగి జిల్లా కలెక్టర్‌తో సమీక్షించాల్సి ఉండగా, వాతావరణం అనుకూలించకపోవటంతో సాధ్యం కాలేదు. దీంతో మెదక్ జిల్లా చేరుకుని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం హెలికాప్టర్‌ను మెదక్ ఎస్పీ కార్యాలయంలో దించి జిల్లాలో వరదల పరిస్థితిపై అక్కడే సమీక్ష నిర్వహించారు. జిల్లాలో వరద పరిస్థితిని కలెక్టర్ సీఎంకు నివేదించారు. వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం బాగా పని చేసిందని సీఎం కితాబిచ్చారు. సమీక్షలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, ఎంపీ రఘునందన్ రావు తదితరులు పాల్గొన్నారు. మెదక్ నుంచే సీఎం కామారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఫోన్ చేసి వరద పరిస్థితులపై ఆరా తీశారు. సత్వరం సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల నేపథ్యలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవా లని సీఎం ఆదేశించారు. గురువారం ఉదయం తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు శ్రీధర్‌బాబు, సీతక్కతో కలిసి వరద పరిస్థితిపై సమీక్షించారు. హైదరాబాద్ నగరంతోపాటు అన్నిచోట్లా శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వినాయక మండపాల వద్ద విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లతో భక్తులకు ప్రమాదం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. హైదరాబాద్‌లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. చెరువులు, కుంటలకు గండ్లు పడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది ఆస్పత్రుల్లో సరిపడా మందులు అందుబాటులో ఉంచుకోవడంతోపాటు అవసరమైన చోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్‌బృందాల సాయం తీసుకోవాలని సీఎస్‌ను ఆదేశించారు.




# విద్యావాలంటరికి లయన్స్ క్లబ్ చేయూత

శేరిలింగంపల్లి, ఆగస్టు 28(వాయిస్ టుడే): గంగారాం ప్రభుత్వ పాఠశాలలో విద్యావాలంటరిగా విధులు నిర్వహిస్తున్న సీతా రాధిక లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ 2 నెలల జీతం రూ 24 వేల రూపాయలను అందచేయడం జరిగింది. విద్యావాలంటరలీకు ప్రతి నెల స్వచ్ఛంగా సంస్థలు ముందుకు వచ్చి జీతాలు అందజేయడం జరుగుతుందని ఈ మేరకు లయన్స్ క్లబ్ ముందుకు రావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్ సంతోషం వ్యక్తం చేశారు. విద్యావాలంటరికీ చేయూత అందించడం కోసం మరిన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని లయన్స్ క్లబ్ హెూప్ ప్రధాన కార్యదర్శి కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జోన్ చైర్మెన్ బసిరెడ్డి మధూసుధన్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ బర్కా మల్లేశ యాదవ్ , మారం ప్రసాద్ , బస్వరాజు , పాఠశాల అమ్మ అదర్శ పాఠశాల చైర్మెన్ భీమమ్మ, ఉపాధ్యాయ కమిటి నరహరి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రులు పురస్కరించుకొని..



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. హాజరైన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, గణేష్ మండపాల నిర్వహకులు.



# బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో డి ఎస్ ఎస్ భవన్ వద్ద నిరసన

## ఫీజు బకాయిలు విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్: ఆగస్టు 28బీ( వాయిస్ టూ డే): రాష్ట్రంలోని బీసీ విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈరోజు డి.ఎస్.ఎస్ భవన్ వద్ద భారీ స్థాయిలో ముట్టడి కార్యక్రమం చేపట్టారు.నేతలు పేర్కొన్నట్లుగా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 14 లక్షల మంది కాలేజీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.6,000 కోట్ల వరకు ఉన్నాయి. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ, విద్యార్థులు స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లపై ఆధారపడి చదువుకుంటున్నారని, కానీ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నాయని విమర్శించారు. దీని వల్ల విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన తెలిపారు. ఫీజు బకాయిలను వెంటనే చెల్లించకపోతే తీవ్ర స్థాయి ఉద్యమాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేముల రామకృష్ణ, గుజ్జ కృష్ణ, నందగోపాల్, సుధాకర్ ముదిరాజ్, తదితర నాయకులు పాల్గొన్నారు.



# నూతన వినాయక మండపాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

## ఐక్యతకు మారుపేరు శ్రీనగర్ కాలనీ: కార్పొరేటర్ బన్నాల

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి చిలుకానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో కాలనీ అసోసియేషన్ సభ్యుల సొంత నిధులతో నిర్మించుకున్న నూతన వినాయక షెడ్ మండపాన్ని వినాయక చవితి పండగ పర్వదినాన లాంఛనంగా కాలనీ అధ్యక్షులు కాలనీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ వినాయక చవితి పండగ పర్వదినాన నూతన వినాయక మండపం, షెడ్ ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని కాలనీ అసోసియేషన్ సభ్యుల ఐక్యతకు మారుపేరుగా నిలిచిన శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను అభినందిస్తూ సొంత నిధులతో షెడ్డు ఏర్పాటుకు సహకరించిన సభ్యులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బ్యాలెన్స్ వర్క్ ప్రహరీ గోడ ఎత్తు పెంచడం,గేట్,సిమెంట్ ఫ్లోరింగ్, ఎలక్ట్రికల్ పోల అండ్ లైట్ ని ఏర్పాటు చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండయ్య, మురళీధర్ రెడ్డి , శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, యువ సాయి , ప్రభాకర్ రెడ్డి, దినేష్, సురేష్, మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా గోల్డ్ స్టార్ అసోసియేషన్.. గణేష్ పూజ హెూమం



హైదరాబాద్: కావాడిగుడలో గోల్డ్ స్టార్ అసోసియేషన్.. వాసులు 33వ గణేష్ పూజ హెూమం ఘనంగా నిర్వహించరు "వినాయక ఆగమనం" కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ హాజరై, భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడిని స్వాగతించారు.వినాయక చవితి వేడుకల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ప్రత్యేక పూజలతో మొదలైన కార్యక్రమంలో గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ వినాయకుడికి పూజ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా "వినాయకుని అనుగ్రహంతో ప్రతి ఇంట్లో సంతోషం, శాంతి, ఐక్యత కలగాలి. యువత సమాజ నిర్మాణంలో భాగస్వాములై ఉండాలని" ఆకాంక్షించారు. అదే విధంగా ఆ దేవ దేవుడి దయ వల్ల ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంతేగాక, వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠకు చేసిన ఏర్పాట్లు, కళాత్మకంగా అలంకరించిన మండపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గోల్డ్ స్టార్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కమిటీ మెంబర్ నందలా శ్రీకాంత్ గోల్డ్ స్టార్ కమిటీ వాసులు తెలిపారు



# రామంతాపూర్ కట్టమైసమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద కార్పొరేటర్ బండారు శ్రీవాణి ప్రత్యేక పూజలు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- గణేష్ నవరాత్రుల సందర్భంగా రామంతాపూర్ కట్టమైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద ప్రత్యేక గణపతి హెూమం కార్యక్రమంలో రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ గణనాథుడు విఘ్నాలను తొలగించి సర్వజనులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనసారా ప్రార్థిస్తు, రామంతపూర్ ప్రజలు అభివృద్ధి, ఆనందం, ఐకమత్యంతో ముందుకు సాగాలని గణపతి ఆశీస్సులు కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నవీన ఆచార్య, వాక నరసింహారావు, రాణా ప్రతాప్ పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు ప్రారంభోత్సవం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) 125 డివిజన్ గాజులరామారం పరిధిలోని దేవేందర్ నగర్ MRO ఆఫీస్ మెయిన్ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది పడుతున్నామని గత నేల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించి విన్నపించగా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.34 లక్షల రూపాయలు మంజూరు చేయించి సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, రాష్ట్ర జాయింట్ కన్వీనర్ సమీర్ ఖాన్, నియోజకవర్గ మైనార్టీ విభాగం వర్కింగ్ చైర్మన్ అమీర్ అలీ, డివిజన్ ??అధ్యక్షులు ఎండి .లాయక్ , రియాజ్, అబ్దుల్ కలామ్, బాబుఖాన్, నూరోద్దీన్, మహమూద్, కాయమ్ అలీ, జలాల్, వాలి, యాదగిరి, అంజాద్, షఫీ, ముంతాజ్ మరియు కాంగ్రెస్ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# "గణనాథుడి" కృపా కటాక్షాలు ప్రజలపై సంపూర్ణంగా ఉండాలి : బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(వాయిస్ టుడే): 125 - గాజుల రామారం డివిజన్ లోని మిథిలా నగర్ లో "మిథిలా సేవా సంఘ్" గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆ గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు...విఘ్నాలను తొలగించే దైవం ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలపై సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మిథిలా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు మిథిలా సేవా సంఘ్ నాయకులు రవీంద్రనాథ్ ఠాగూర్, చెంగల్ రాయుడు, పోతినేని ప్రవీణ్, చంద్ర మోహన్, విజయ్, శ్రవణ్, వెలగపూడి శ్రీనివాస్, రమేష్, వెంకట్, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, శ్రీకర్ గుప్తా, సాంబశివ రెడ్డి, చిన్నా చౌదరి, స్వామి, వైఎస్, శివనాయక్, ప్రసాద్, అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



# రామంతాపూర్ బాధిత కుటుంబానికి పరిహారం

## పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో అందచేసిన అధికారులు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- రామంతాపూర్‌లో విద్యుత్ షాకుతో మృతి చెందిన బాధితులకు ప్రభుత్వం నుంచి పరిహారం అందచేశారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో మృతుడు సురేష్‌యాదవ్ కుటుంబానికి ప్రభుత్వం తరుపున తక్షణ సహాయం రూ.50వేల చెక్కును రెవెన్యూ అధికారులు అందచేశారు. ఇప్పటికే ఇదే ప్రమాదంలో మృతి చెందిన అందరికీ చెక్కులను అందచేసిన విషయం తెలిసిందే.

**త్వరలోనే రూ.5 లక్షల పరిహారం..**

బాధిత కుటుంబాలకు త్వరలోనే రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం నుంచి ఇప్పించేలా కృషి చేయనున్నట్టుగా రామంతాపూర్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి బాధితులకు పరిహారంతో పాటు ఇతర అన్ని రకాలుగా కావాల్సిన సహాయ సహకారాలను అందించనున్నట్టుగా చెప్పారు. ఈ కార్యక్రమంలో చెటబోయిన అంజయ్య యాదవ్ , వలపు శ్రీకాంత్ యాదవ్,బొడ్డు బాలయ్య యాదవ్,గండం సత్యనారాయణ యాదవ్,అల్లాడి సంతోష్ యాదవ్ , మామిండ్ల మల్లేశ్ యాదవ్,కన్నా యాదవ్,అల్లాడి గణేష్ యాదవ్ , ముత్యాల జంగయ్య, సి జంగయ్య, సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# మోడీ బిల్డర్ ఎస్ ఆర్ నాయక్ నగర్ అపురూప కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ ఆగస్టు 28( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి 130 సుభాష్ నగర్ డివిజన్,మోడీ బిల్డర్ (ఎస్ఆర్ నాయక్ నగర్) అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులు మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మోడీ బిల్డర్ ఎస్ ఆర్ నాయక్ నగర్ అపురూప కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.. కాలనీ అభివృద్ధికి కృషి చెయ్యాలని కోరారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధనుంజయ్, సెక్రటరీ చందు, ట్రెజరర్ జెసి రెడ్డి, ఉపాధ్యక్షులు శైలజ, కాలనీ సభ్యులు సౌరబ్ సింగ్, మోహన్ జా, కులకర్ణి, ఉదయన్, ఉషాకళ్యాణి, జి. రాజు, వెంకట్, గణేష్, రషీదా పాటు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 28(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ మర్యాదపూర్వకంగా కలిసి (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 20, 21, 22, 23 డివిజన్లలో సాయి నగర్, దేవేందర్ నగర్, ఆదిత్య కాలనీ, బాచుపల్లి డబల్ బెడ్ రూమ్స్, రామకృష్ణ ఎంక్లేవ్, వాసవి లేఔట్, ప్రశాంతి గోల్డెన్ హిల్స్ స్మశాన వాటిక కొరకు మరియు పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన లినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి లి. అనంతరం అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించి అతిత్వరలో వారి సమస్యని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ నాయకులు, సీనియర్ నాయకులు, పాస్టర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



## తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

### తెలంగాణ కార్మిక సమైక్య

హైదరాబాద్: ఆగస్టు 28బీ( వాయిస్ టూ డే): తక్షణమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ కార్మిక సమైక్య డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదర్ గూడ లోని ఎన్.ఎస్.ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమైక్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు దుర్గ భవాని, ఉపాధ్యక్షులు ఆల్బాల వెంకన్న, ఉమెన్ రైట్స్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ లతో కలసి సలహాదారు లచ్చయ్యలు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నికలు క్రమం తప్పకుండా ఎన్నికలు జరుపుతున్నారన్నర, కానీ ఆరు సంవత్సరాలైనా కూడా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదని విమర్శించారు. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని చెప్పారు. బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యాదగిరి, కార్యదర్శి ఏసు పాదం, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నరసింగరావు, కార్యదర్శి బండిపెల్లి మల్లేష్,తెలంగాణ కార్మిక సమాఖ్య ముస్సిపాలిటి విభాగం రాష్ట్ర అద్యక్షులు ఎడెల్లా సన్ని తదితరులు పాల్గొన్నారు.



## ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి తేజ కాలనీలో మొదటి పూజలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సాయి తేజ కాలనీలో నిర్వహించిన శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాల భాగంగా సాయి తేజ కాలనీ అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి పూజలు పాల్గొన్న తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం మరియు వివిధ నాయకులు విచ్చేసి స్వామివారి ఆశీస్సులు పటాన్చెరు మరియు ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు సుఖశాంతులతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఆ గణనాధుని ఆశీర్వాదం ప్రజలపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి తేజ కాలనీ అధ్యక్షులు సునీల్ రెడ్డి కుటుంబ సభ్యులు, మరియు కాలనీ కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళలు తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం, మరియు మాజీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి అండ

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, జివిఆర్



కూకట్ పల్లిబీ ఆగష్టు 28(వాయిస్ టుడే) పేదింటి ఆడపడుచుల పెళ్లిళ్లకు కల్యాణలక్ష్మి కొండంత అండగా నిలుస్తోందని కూకట్ పల్లి వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ రాజు కాలనీకి చెందిన రాసమల్ల అనసూయ(69) %ఓ/శీ% రాసమల్ల కొమ్మలు, అనారోగ్యం కారణంగా నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది.. వారికి స్టంట్ వేసి సర్జరీ చేయాలని వైద్యులు సూచించడంతో వారి కుమారుడు రాజేందర్ కూకట్ పల్లి లోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో సంప్రదించగా గొట్టిముక్కల వెంకటేశ్వరరావు బండి రమేష్ ద్వారా ముఖ్యమంత్రి సహానిదికి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి ఎల్ ఎల్ ఓసీ సీద్వారా రూ. 4లక్షలు మంజూర్ అయ్యాయి. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా వారి కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వర రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్, సాధు ప్రతాప్ రెడ్డి, గంధం రాజు, ఆకారం అనిల్, తదితరులు పాల్గొన్నిరు. ఈ సందర్భంగా వారి కుమారుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, బండి రమేష్ కు, గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండో రోజు మహా గణపతి పూజలు



నాచారం ఆగస్టు 28(వాయిస్ టుడే): ఓం శ్రీ విజయ గణపతి టెంపుల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండో రోజు మహా గణపతి పూజలో పాల్గొన్న ఆర్య నగర్ వాసులు యువకులు పిల్లలు పెద్దలు బస్తి వాసులు అందరూ కలిసి పాల్గొన్నారు మహాగణపతికి పూజలు బస్తీ సుఖ సంతోషాలతో ఉండాలని అందరూ అంగరంగ వైభవంగా వ్యాపారాలు ఉద్యోగాలు అభివృద్ధితోపాటు నూరేళ్ల ఆయుషు బస్తీ వాసులందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రతిరోజు నవరాత్రి పూజలు భక్తులందరూ పాల్గొని గణపతి విజయ గణపతి అనుగ్రహ కృపకు కటాక్షకు పాత్రులు అవ్వండి.



## దళిత విద్యార్థుల ఫీజు బకాయిలకు సహకరించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

### ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థులు తల్లిదండ్రులు

కంటోన్మెంట్ :ఆగష్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి) హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ఉన్న తెలంగాణ దళిత విద్యార్థినీ విద్యార్థులు 64 మందికి అడ్మిషన్ల, ఫీజు బకాయిలు 18 కోట్ల రూపాయలు స్టేషనరీ బకాయిలు 21 లక్షలు మరియు 10 లక్షల స్కాలర్షిప్ బకాయిల నిధులకు సంబంధించి గత కొన్ని రోజుల క్రితం విద్యార్థుల తల్లిదండ్రులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని ఆశ్రయించి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పించడానికి సహకరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ను కలిసి విషయం తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీ గణేష్. వెంటనే స్పందించిన ఉపముఖ్యమంత్రి అధికారులను పిలిపించుకొని విద్యార్థులకు వెంటనే అడ్మిషన్లు ఇప్పించి వారి బకాయిలను విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు విద్యార్థుల సమస్యలను పరిష్కరించారు ఈ సందర్భంగా గురువారం విద్యార్థుల తల్లిదండ్రులు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ నివాసం కి చేరుకొని ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారమే తనధ్యేయం. ఇది నా బాధ్యత అని వారికి తెలిపారు. త్వరలోనే ఉప ముఖ్యమంత్రి దగ్గర సమయం తీసుకుని విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రుల తో కలిసి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేద్దామని ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎమ్మెల్యేకు సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు



## చిట్కుల్ గ్రామ ఏకదంతా యువజన సంఘం ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో గణపతి ప్రత్యేక పూజలు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : పటాన్చెరు మండలంలోనీ చిట్కుల్ గ్రామంలో వినాయక నవరాత్రులు పురస్కరించుకుని చిట్కుల్ గ్రామ వినాయక నవరాత్రుల సందర్భంగా రోజు ఏకదంత యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఏకదంతా యువజన సంఘ సభ్యులు,మరియు కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.



## కూకట్ పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి స్వర్ణోత్సవ పూజ

### బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్ పల్లి, ఆగష్టు 28(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం వినాయక చవితి పర్వదినం సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు వారి స్వగృహంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారి క్యాంప్ కార్యాలయంలో వినాయకుని ప్రతిష్టించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడి స్వర్ణోత్సవ పూజ వేడుకల్లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో భజరంగ్ దళ్ వినాయక మండపం, టీం జూనియర్ భజరంగ్ దళ్ మండపం, వడ్డేపల్లి ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో ప్రతిష్టించిన మట్టి వినాయకుడు, యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిరోజ్‌గూడా మండపం, బోయిన్‌పల్లి పప్పు పటేల్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన హనుమాన్ యువసేన గణేష్ మండపాలను సందర్శించి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ “వినాయక చవితి పర్వదినం మన సాంప్రదాయాలకు ప్రతీక. విఘ్నేశ్వరుడు సమాజంలో ఉన్న ప్రతి విఘ్నాన్ని తొలగించి అందరికీ సుఖశాంతులు ప్రసాదించాలని, ఐక్యత, సామరస్యానికి వినాయక ఉత్సవాలు దోహదపడతాయని తెలిపారు. .

## శంకర్‌బాగ్‌లోని తుల్జా బవానీ దేవాలయంలో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణనాథుడు

### ముఖ్య అతిథి ఆర్ వి .మహేందర్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు



కూకట్‌పల్లి, ఆగష్టు 28(వాయిస్ టుడే) హైదరాబాద్ నగర్ పరిధిలోని గోషామహల్ నియోజకవర్గం ఉస్మాన్ గంజ్ శంకర్‌బాగ్ లోని తుల్జా బవానీ దేవాలయంలో తెలంగాణ శేఖర్ ఆర్గనైజర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గురువారం ముఖ్య అతిధిగా గోషామహల్ నియోజకవర్గం ఆర్ వి .మహేందర్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో భాగంగా గోషామహల్ నియోజకవర్గం నాయకులు నవీన్ వర్మ, హనుమంతు, విజయ్, యాదయ్య, జగదీష్, అశోక్, జనరధన్, సత్య నారాయణ తదితరులు హాజరయ్యారు.



## సీఎం వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యుల పరామర్శ

### టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఆగష్టు 28(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు జైపాల్ రెడ్డి తండ్రి వెల్దండ రామచంద్రా రెడ్డి ఇటీవల స్వర్గస్తులయ్యార. ఈ నేపథ్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లాలోని తిరుమలాపూర్ గ్రామంలో వారి స్వగృహంలో జైపాల్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను కలసి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, టీపీసీసీ సెక్రటరీ గజ్జి భాస్కర్ తదితరులు పరామర్శించారు. అనంతరం రామచంద్ర రెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఈ దుఃఖ సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని, శాంతిని ప్రసాదించాలని ప్రార్థించారు.

## వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

### ఐ.యు.ఎం.ఎల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీరు హమీద్ అలీ



సికింద్రాబాద్, ఆగస్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల కామారెడ్డి జిల్లా లో ప్రస్తుత పరిస్థితి చాలా ఆందోళనకరంగా మారిందని, ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలను సురక్షితమైన ప్రదేశానికి తరలించాలనీ, వీలైనంత త్వరగా సహాయ సహకారాలు అందించాలని ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్ హమీద్ అలీ డిమాండ్ చేశారు. వరి ఉత్పత్తిలో కీలకంగా ఉన్న జిల్లా కామారెడ్డి జిల్లా లో భారీ వర్షాలు వల్ల నష్టపోయిన జిల్లా పరిసర ప్రాంత రైతులకు పరిహారం చెల్లించాలనీ, వరద బాధితులకు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పంట నష్టం తో పాటు ఇల్లు కూలిపోయాయి, నిత్యవసర సరుకులు సైతం నీటిలో కొట్టుకుపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులకు ప్రజలకు యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక సహాయం అందించి నిత్యవసర వస్తువులను అందించి ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వరద బాధితులకు ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఆధ్వర్యంలో బాధితులకు నిత్యావసర సరుకులు నుంచి నున్నట్లు మీరు హమీద్ అలీ ఒక ప్రకటన విడుదల చేశారు.

# నూతన రైలు మార్గానికి ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదం



సికింద్రాబాద్, ఆగస్ట్ 28 (వాయిస్ టుడే ప్రతినిధి): కర్ణాటక, తెలంగాణ, బీహార్,అస్సాం రాష్ట్రాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా 3మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులను గుజరాత్ కచ్‌లోని సుదూర ప్రాంతాలను కలపడానికి ఒక నూతన రైలు మార్గాన్ని ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఈఎ) ఆమోదించింది. ఈ నూతన రైలు మార్గం వల్ల ప్రయాణీకులు, సరకు రవాణాకు ప్రయోజనం చేకూరుతుంది. కచ్ సరిహద్దులోని రాన్ ఆఫ్ కచ్, హరప్పా సైట్ ధోలావీరా, కోటేశ్వర్ ఆలయం, నారాయణ్ సరోవర్, లఖ్‌పత్ కోటలను కలపడం ద్వారా పర్యాటకరంగా అభివృద్ధికి నూతన రైలు మార్గం దోహద పడుతుంది. రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌కు అదనంగా 565 రూట్ కిలోమీటర్లను జోడించడంతో బొగ్గు, సిమెంట్, క్లింకర్, ఫ్లై-యాష్, స్టీల్, కంటైనర్లు, ఎరువులు, వ్యవసాయ వస్తువులు, పెట్రోలియం ఉత్పత్తుల రవాణాకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది. కేంద్ర మంత్రివర్గం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన రూ. 12,328 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం నాలుగు ప్రాజెక్టులను ఆమోదించింది. ఈ ప్రాజెక్టులలో దేశాల్పర్ - హాజీపిర్ - లూనా, వాయోర్ - లఖ్‌పత్ మధ్య నూతన లైన్. సికింద్రాబాద్ (సనత్‌నగర్) - వాడి మధ్య 3వ, 4వ రైల్వే లైన్. భాగల్పూర్ - జమాల్పూర్ మధ్య 3వ లైన్, ఫర్కేటింగ్ - న్యూ టిన్సుకియా మధ్య వేగవంతంగా రవాణా చేయడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. వీటి అనుసంధానాన్ని పెంచడంలో భాగంగా, ఆమోదించబడిన మల్టీ-ట్రాకింగ్ ప్రాజెక్టులు సుమారు 3108 గ్రామాలకు, దాదాపు 47.34 లక్షల జనాభాకు, కాలబురగి జిల్లాకు అనుసంధానాన్ని మెరుగుపరచడం ద్వారా కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాం రాష్ట్రాలకు మరింత ప్రయోజనం చేకూరుతుంది. కర్ణాటక,తెలంగాణ వ్యాప్తంగా విస్తరించి ఉన్న 173 కి.మీ పొడవైన సికింద్రాబాద్ (సనత్‌నగర్) - వాడి 3వ, 4 వ లైన్ పూర్తి చేయడానికి ఐదు సంవత్సరాల కాల వ్యవధి రూ,5,012 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ప్రాజెక్టులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నూతన భారతదేశం యొక్క దార్శనికతకు అద్దం పడుతుంది. ఈ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ద్వారా ఈ ప్రాంత ప్రజలను "ఆత్మనిర్భర్ " గా చేస్తూ వారి ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతుంది. గుజరాత్, కర్ణాటక, తెలంగాణ, బీహార్, అస్సాం రాష్ట్రాలలోని 13 జిల్లాలకు విస్తరిస్తూ ఈ నాలుగు ప్రాజెక్టులు భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను దాదాపు 565 కి.మీ.లు పెంచుతాయి. రైల్వేలు పర్యావరణకి అనుకూలమైనవి, రైల్వేలు ఇంధన సామర్థ్యం గల రవాణా విధానంగా ఉండటం వల్ల వాతావరణ పరిరక్షణ లక్ష్యాలను సాధించడంలో , దేశం యొక్క లాజిస్టిక్స్ ఖర్చును తగ్గించడంలో సహాయపడుతుంది, చమురు దిగుమతిని (56 కోట్ల లీటర్లు) తగ్గిస్తోంది. 14 కోట్ల చెట్ల పెంపకానికి సమానమైన కార్బన్ ఉద్గారాలను (360 కోట్ల కిలోలు) తగ్గిస్తుంది. బొగ్గు, కంటైనర్లు, సిమెంట్, వ్యవసాయ వస్తువులు, ఆటోమొబైల్, పిఓఎల్, ఇనుము ,ఉక్కు, ఇతర వస్తువుల రవాణాకు కీలకమైన మార్గాల్లో లైన్ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా లాజిస్టికల్ సామర్థ్యాన్ని పెంచడం ఈ ప్రాజెక్టుల లక్ష్యం. సికింద్రాబాద్ - వాడి మధ్య 3 వ ,4 వ లైన్ ప్రాజెక్టు గురించి సంక్షిప్త సమాచారం, తెలంగాణలోని ముఖ్యమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో సికింద్రాబాద్ (సనత్‌నగర్) - వాడి 3 వ, 4 వ రైల్వే లైన్ ఒకటి. ఇందులో సనత్‌నగర్ - హఫీజ్‌పేట మధ్య 3 వ లైన్ నిర్మాణం, హఫీజ్‌పేట - వాడి మధ్య 3 వ ,4 వ లైన్ నిర్మాణం ఉంటుంది . ఈ ముఖ్యమైన లైన్ 173 కి.మీ. దూరం ఉండి 3 వ ,4 వ లైన్ నిర్మాణానికి దాదాపు రూ.5,012 కోట్లు ఖర్చవుతుందని అంచనా. ఈ రైల్వే లైన్ తెలంగాణ , కర్ణాటక రాష్ట్రాల పరిధిలోకి వస్తుంది. ఈ లైన్ కోచింగ్ , సరుకు రవాణా రైళ్ల నిర్వహణతో రద్దీగా ఉండడం వలన 3 వ, 4 వ లైన్ నిర్మాణానికి ప్రతిపాదించబడింది. ఈ లైన్ సిమెంట్ పరిశ్రమలు, థర్మల్ పవర్ ప్లాంట్లకు ప్రయోజనకారిగా ఉంటూ సిమెంట్ మరియు క్లింకర్ రవాణా చేయడానికి ఉపయోగపడుతూ తద్వారా సిమెంట్ పరిశ్రమ ఉత్పత్తిని పెంచడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఈ ప్రాజెక్ట్ 5 సంవత్సరాల కాలంలో పూర్తవుతుందని భావిస్తున్నారు. దీనికి సుమారు 226 హెక్టార్ల భూమి అవసరం ఉంది. కోచింగ్ , సరకు రవాణా రైళ్లు నడపడానికి నూతనంగా నిర్మించనున్న3 వ, 4 వ రైల్వే లైన్ ద్వారా అదనపు రవాణా మార్గాలు సృష్టించడం ద్వారా అదనపు ఆదాయాన్ని సృష్టిస్తుంది. రైళ్ల సమయపాలనను పెంచుతుంది.



## బీసీ యుద్ధభేరి పోస్టర్ మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరణ

కాచిగూడ, ఆగస్ట్ 28: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ఈ నెల 31వ తేదీన రవీంద్రభారతిలో నిర్వహించనున్న బీసీ యుద్ధభేరి పోస్టర్ను గురువారం బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధానకార్యదర్శి తంగెళ్లమూడి నందగోపాల్, జోషి రాఘవ, మాణిక్ ప్రభు యాదవ్, భరత్ గౌడ్, ఓబీసీ సీనియర్ నేత గోపిశెట్టి ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడికి జస్టిస్ ఎన్.వి.రమణ దంపతుల పూజలు



సంజీవరెడ్డినగర్: వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం ఎస్సార్‌నగర్ ఎస్సార్టీ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.రమణ దంపతులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మట్టిలో పుట్టిన మహిమాన్వితుడు




హైదరాబాద్: పంట పొలాల్లోని బంక మట్టి, కలకత్తాకు చెందిన గంగమట్టి, వరిపొట్టు, కర్రలు, సుతిలి ఉపయోగించి వాటర్ కలర్స్‌తో 63 అడుగుల "ఎకో ఫ్రెండ్లీ" మహాగణపతిని నగరంలోని నాగోలులో ప్రతిష్ఠించారు. తిరంగా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతుల ధర్మారెడ్డి గార్డెన్స్ పార్కింగ్ స్థలంలో శ్రీవిశ్వసేన గణపతి విగ్రహాన్ని నెలకొల్పారు. 19 ఏళ్లుగా వినాయక ప్రతిమను నెలకొల్పుతున్నామని, 9 ఏళ్లుగా పర్యావరణ హిత విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నట్లు అసోసియేషన్ సభ్యులు తెలిపారు. నగరంలో వినాయక ప్రతిమల నిమజ్జనం తరువాతి రోజు.. ప్రతిష్ఠించిన చోటే ఈ గణేశుడిని నిమజ్జనం చేస్తామన్నారు.

# 42 శాతం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపి

### ప్రత్యేక పార్లమెంట్ సమావేశం నిర్వహించి రిజర్వేషన్ల బిల్లును ఆమోదించాలి

### టిపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్, ఆగస్టు 28: విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను బిజెపి అడ్డుకుంటుందని టీ పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. బిజెపికి దమ్ముంటే వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాలు నిర్వహించి బీసీ బిల్లును ఆమోదించాలని, ఇండియా కూటమి పూర్తి మద్దతిస్తుందని ఆయన స్పష్టం చేశారు. వినాయక చవితి సందర్భంగా గాంధీభవన్ లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శులు నాగభూషణం. కొమరయ్య, ఉపాధ్యక్షుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ , శ్రీనివాస్ గౌడులు గురువారం మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నెల రోజులపాటు పార్లమెంటు సమావేశాలు జరిగితే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్, మిగతా బీజేపీ ఎంపీలు ప్రధానిని కలిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశాల్ని ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు. బిజెపి నేతలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడానికి బిజెపి రకరకాల కుట్రలు చేస్తుందని ఆయన ధ్వజమెత్తారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి వద్ద ఉందని వెంటనే ఆమోదించి బీసీలకు న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిజెపికి బీసీలు సరైన రీతిలో గుణపాఠం చెబుతారని, బిజెపి బీఆర్ఎస్ పార్టీలను వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బొంద పెడతారని ఆయన హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని, విజయమే లక్ష్యంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వినాయక నవరాత్రి వేడుకలు ప్రశాంతంగా ముగియడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. మండప నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.



## ఆకట్టుకున్న శ్రీకృతి, శ్రీత సాంస్కృతిక కార్యక్రమాలు

సికింద్రాబాద్, ఆగస్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి): గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ముషీరాబాద్ రాంనగర్ లోని శ్రీధర్ ప్లాజా నటరాజ్ రెసిడెన్సి అపార్ట్మెంట్లో రెండవ రోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంట్ సెక్రెటరీ రామకృష్ణ చంద్రమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నరేష్ కుమార్ టీఎస్ టీఎస్ హాస్పిటల్ న్యూరో సర్జన్ పాల్గొని మాట్లాడారు. మనం ఎప్పుడు భగవంతుని తలుచుకోవాలనీ, ముందుగా ఆ దేవదేవుడైన గణపతిని తలుచుకొని కార్య మొదలుపెట్టాలనీ తెలిపారు. అపార్ట్మెంట్ సెక్రటరీ రామకృష్ణ చంద్రమౌళి మాట్లాడుతూ బాల బాలికల ప్రతిభను వెలికి తీయడం మనందరి బాధ్యత అని, నేటి బాలలే రేపటి పౌరులని వారిని కచ్చితంగా మనం ప్రోత్సహించాలని సూచించారు. లలిత విష్ణు సహస్రనామ పారాయణాలతో ప్రారంభమైన కార్యక్రమం గణపతి పాటలు అరుణ, లౌక్య, అనురాధ లు గావించారు. ఈ సాంస్కృతి కార్యక్రమాలలో ముఖ్యంగా శ్రీకృతి, శ్రీత చేసిన నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసి భక్తులను ఆకట్టుకున్నాయి. వీరికి ముఖ్య అతిథి ఆశీర్వచనాలు అందించారు. కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సీఎం రావు,రాధ, శ్రీనివాస్,శ్రీలత మురళి, వినేష్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ యజ్ఞోత్సవానికి కుందారం గణేష్ చారికి ఆహ్వానం

### విశ్వకర్మలకు పదవులు ప్రకటించాలి: కుందారం గణేష్ ఆచారి

సికింద్రాబాద్, ఆగస్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి): దాదాపు 44 సంవత్సరాల నుంచి ప్రపంచ శాంతి కై ప్రతి ఏటా సెప్టెంబర్ 17 న విరాట్ విశ్వకర్మ యజ్ఞోత్సవ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నా మనీ, ఈ సంవత్సరం సెప్టెంబర్ 17న ఉప్పల్ భగాయత్ విశ్వకర్మ ఆత్మగౌరవ భవన ప్రాంగణంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞోత్సవము జరుపుతున్నామని విశ్వకర్మ యజ్ఞోత్సవ కమిటీ తెలిపింది. ఇది ప్రపంచం ప్రశాంతంగా జీవించాలని 140 కోట్ల భారతీయులు సుఖసంతోషాలతో ఉండాలని 101 అగ్ని గుండాలు ఏర్పాటుచేసి, దంపతులతో వేదమంత్రాల మధ్య యజ్ఞం నిర్వహించబడుననీ, కనివిని ఎరుగని పద్ధతుల్లో యజ్ఞం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యజ్ఞోత్సవాలకు కేంద్ర మంత్రులను రాష్ట్ర ముఖ్యమంత్రిని గతంలో ఆహ్వానించామనీ, ఈ సంవత్సరం రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులను ఆహ్వానిస్తున్నట్లు యజ్ఞ కమిటీ అధ్యక్షులు సుంకోజు రమేష్ చారి తెలియచేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గురువారం ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ ఆచారి కి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా కుందారం గణేష్ ఆచారి మాట్లాడుతూ... త్రితాకృత ద్వాపర యుగము నుండి విశ్వకర్మలకు ప్రభుత్వాలు పాలకులు సముచితమైన స్థానం కల్పించారనీ, ఈసారి కూడా విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ చైర్మన్ గా, డైరెక్టర్ గా ఎమ్మెల్సీ గా, ప్రకటించ వలసిన అవసరం ఉన్నదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్వకర్మ కార్పొరేషన్కు 1000 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు సుంకోజు రమేష్ చారి, ప్రధాన కార్యదర్శి సువర్ణ చారి, కోశాధికారి రామాచారి, మనవయ సంఘం అధ్యక్షులు సుంకోదు కృష్ణమాచారి, కోశాధికారి గంధాల శ్రీనివాస్, ఆత్మగౌరవ కమిటీ సభ్యులు ఎర్రోజు వేణుగోపాల్, మనుమయ సంఘ సోషల్ మీడియా కార్యదర్శి మేడం శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన కూచిపూడి నృత్యాలు

### కళానృత్యనికేతన్ విద్యార్థుల ప్రదర్శనలు

సికింద్రాబాద్, ఆగస్టు 28 (వాయిస్ టుడే ప్రతినిధి): కళానృత్య నికేతన్ కూచిపూడి స్కూల్ విద్యార్థుల నాట్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో జామై ఉస్మానియా లలితానగర్ కాలనిలో ఉన్న శ్రీ విజయ గణపతి ఆలయ ప్రాంగణంలో బుధవారం నుంచి రెండు రోజుల పాటు విద్యార్థుల నాట్య ప్రదర్శనలు కొనసాగాయి. తొలి రోజు 70 మంది వరకు విద్యార్థులు వివిధ అంశాల్లో ప్రదర్శనలు ఇవ్వగా రెండవ రోజైన గురువారం యాభై మంది విద్యార్థులు కూచిపూడి నృత్యాలతో ఆహుతులను అలరించారు. ప్రతిఏటా వినాయక చవితి సందర్భంగా కళానృత్య నికేతన్ కూచిపూడి అకాడమీ ఆధ్వర్యంలో విజయ గణపతి ఆలయంలో ప్రదర్శనలు ఇవ్వడం పదిహేడేళ్ల నుంచి అనవాయితీగా వస్తుంది. ఇందులో భాగంగానే అకాడమీ డైరెక్టర్ బిందు అభినయ్ ఆధ్వర్యంలో జూనియర్, సీనియర్ విద్యార్థులు బజమానసం మొదలు వెంపటి చినసత్యం రచించిన వివిధ నృత్యరూపాలను ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 29 ఆగస్టు 2025

# మార్పు,మార్పు అంటే రైతులు పడిన కష్టాలనే తిరిగి తీసుకువచ్చిన "కాంగ్రెస్ మార్క్"పాలన :ఎంపీ రవిచంద్ర





కొత్తగూడెం: రాష్ట్రంలో ఇక నుంచి ఏ ఎన్నికలు వచ్చినా కూడా బీఆర్ఎస్ విజయఢంకా మోగించడం తథ్యమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ధీమాగా చెప్పారు.ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందని,రెండేళ్లు గడవక ముందే కాంగ్రెస్ పాలనను ప్రజలు ఛీదరించుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు వైపు ప్రజలు తిరిగి చూస్తున్నారన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు వచ్చే నెల 10,11తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించ్ నున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయనున్న కేటీఆర్ పర్యటనను దిగ్విజయం చేసేందుకు గాను కొత్తగూడెం తెలంగాణ భవన్‌లో గురువారం సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ తాతా మధుతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆధ్వర్యాన జరిగిన ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వర రావు, హరిప్రియ నాయక్, మెచ్చా నాగేశ్వరరావు,నాయకులు మానే రామకృష్ణ,దిండిగల రాజేందర్, సీతామహాలక్ష్మి, రాంప్రసాద్ తదితర ప్రముఖులు హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, అలవికాని,అమలు చేయలేని ఎడాపెడా హామీలిచ్చి,ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.సామాజిక పింఛన్లను 4వేలకు పెంచుతామని, అమ్మాయిల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తామని వాగ్దానం చేసి అమలు చేయడం లేదని మండిపడ్డారు.పార్లమెంట్ ఆమోదం లేకుండా,రాజ్యాంగం 9వ షెడ్యూల్ లో పొందుపర్చకుండా బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు చేయడం సాధ్యం కాదని తెలిసి కూడా వాగ్ధానం చేశారని కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఎంపీ రవిచంద్ర దుయ్యబట్టారు.కేసీఆర్ సుపరిపాలనలో రైతులు, బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సముచిత గౌరవం దక్కిందన్నారు.కేసీఆర్ హయాంలో రైతులకు మేలు జరిగిందని, వ్యవసాయం పండుగగా మారిందని,యూరియా కోసం ఏనాడు కూడా పడిగాపులు పడాల్సి పరిస్థితి తలెత్తలేదన్నారు.అందుకు భిన్నంగా ఇప్పుడు ఎరువుల కోసం రైతులు రోజుల తరబడి ఇబ్బంది పడాల్సి వస్తున్నదని ఎంపీ వద్దిరాజు ఆవేదన చెందారు. మార్పు,మార్పు అంటే 2004 నుంచి 2014 వరకు రైతులు పడిన కష్టాలనే తిరిగి తీసుకువచ్చిన "కాంగ్రెస్ మార్క్"పాలన అని ఎంపీ రవిచంద్ర ఎద్దేవా చేశారు.కేసీఆర్ పదేళ్ల పాలనను,రేవంత్ రెడ్డి ప్రభుత్వ తీరును ప్రజలు పోల్చుతూ,జరిగిన తప్పును గ్రహించారన్నారు. ఇక నుంచి ఏ ఎన్నికలు వచ్చినా, భద్రాచలం ఉప ఎన్నికతో పాటు స్థానిక సంస్థలు,2028లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ జిల్లాలోని 5 సీట్లను బీఆర్ఎస్ గెలుచుకుంటుందని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందుకుగాను మనమందరం మరింత నిబద్ధత, క్రమశిక్షణ, ఐకమత్యంతో ముందుకు సాగుదామని,కార్యకర్తలకు,ప్రజలకు బీఆర్ఎస్ కొండంత అండగా ఉంటుందని ఎంపీ వద్దిరాజు చెప్పారు.కేటీఆర్‌కు అపూర్వ స్వాగతం పలికి రెండు రోజుల పర్యటనను విజయవంతం చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధు, మాజీ ఎమ్మెల్యేలు వెంకటేశ్వర రావు,కాంతారావు, హరిప్రియ, నాగేశ్వరరావు తదితర ప్రముఖులు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వచ్చే నెల 2వతేదీన తలపెట్టిన "ఛలో కొత్తగూడెం"పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఎంపీ వద్దిరాజుకు వినతిపత్రం అందజేసిన ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్



ఖమ్మం: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం జిల్లా పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ ప్రముఖులు కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఎంపీ రవిచంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘం సభ్యులుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే.ఈ దృష్ట్యా ఎంపీ రవిచంద్రను గురువారం సాయంత్రం ఖమ్మం బురహాన్ పురంలోని క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ అధ్యక్షులు ఈ.రంగనాథ్, కార్యదర్శి కూరపాటి మంజుల, ఉపాధ్యక్షులు మోత్కూరి గోపాలరావు,కోశాధికారి వజినేపల్లి రవి,దమ్మాలపాటి నగేష్, సత్యప్రసాద్ తదితరులు కలిసి వినతిపత్రం అందజేశారు.ఎంపీ వద్దిరాజు వినతిపత్రాన్ని పరిశీలించి వెంటనే స్పందిస్తూ వరంగల్ ప్రాంత ముఖ్య ప్రాంతీయ మేనేజర్ టీ.ఎస్.నఫ్సద్ కు ఫోన్ చేసి డీలర్స్ ఎదుర్కొంటున్న సమస్యల్ని సానుకూలంగా పరిష్కరించాల్సిందిగా కోరారు.తమ విజ్ఞప్తి పట్ల వెంటనే స్పందించిన ఎంపీ రవిచంద్రకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్గీయ వెంకటేశ్వర్లకు ఘనంగా నివాళులు అర్పించిన ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధులు



కారేపల్లి: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, గిరిబాబు తదితరులు స్వర్గీయ జడల వెంకటేశ్వర్లకు ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన వెంకటేశ్వర్లు ఈనెల 14వతేదీన అకాల మృత్యువుకు లోనయ్యారు.ఈ సందర్భంగా దివంగత వెంకటేశ్వర్లు దశదిన కర్మకాండ ఖమ్మం జిల్లా కారేపల్లిలోని స్వగృహంలో గురువారం జరిగింది.రవిచంద్ర,మధు, రాజేందర్, గిరిబాబు తదితర ప్రముఖులు ఈ కార్యానికి హాజరై స్వర్గీయ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.దివంగత జడల వెంకటేశ్వర్లు సతీమణి వసంత, కుమారుడు కళ్యాణ్, కూతురు అంజలి,ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం,సానుభూతి తెలిపారు.

# యాదగిరిగుట్ట దేవస్థానం దుకాణాలు దక్కించుకోవడానికి జోరుగా పైరవీలు

**తాత్కాలిక దుకాణాల గడువు ముగిసిన వైనం.**

**కొండపైన తాత్కాలిక దుకాణాలకు టెండర్ల నోటిఫికేషన్ స్థానికులు డిమాండ్...**



హైద్రాబాద్, ఆగస్టు28 (వాయిస్ టుడే):యాదగిరిగుట్ట దేవస్థానం పరిధిలోని కొండపై ఉన్న దుకాణాలను ఎలాగైనా దక్కించుకోవాలని వర్తక వ్యాపారులు జోరుగా పైన కొనసాగిస్తున్నారు. దేవస్థానానికి కోట్ల రూపాయలు గండి కొడుతున్న వర్తక సంఘం వ్యాపారులు.

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానానికి గండి కొడుతున్న వర్తక సంఘం వ్యాపారులు. కొండపైన తాత్కాలిక దుకాణాల సముదాయాలను పెంచుకుంటూపోతున్నారు. కొండ కింద విష్ణు పుష్కరిణి వద్ద మరియు వ్రత మండపం వద్ద ఉన్న షాపులను వర్తక సంఘంలోకి కలిపేందుకు పైరవీలు చేస్తూ దేవస్థానానికి ఆర్థికంగా నష్టాన్నికి పాల్పడుతున్నారు. దేవస్థానంలో టెండర్ల ద్వారా షాపుల ప్రక్రియ కొనసాగించే పద్ధతిని వర్తక సంఘం వ్యాపారులు పూర్తిగా పైరవీలు చేసి రెన్యువల్ పేరుతో షాపుల కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం కొండపైన తాత్కాలిక దుకాణాల సముదాయాలను టెండర్లు వేయడం ద్వారా దేవస్థానానికి కోట్లలో ఆదాయం సమకూరుతుంది. తద్వారా ఆలయం మరింత అభివృద్ధి జరిగి దేవాదాయ ధర్మాదాయ శాఖకు ఆదాయం పెరిగే అవకాశాలున్నాయి.

కొండపైన ఉన్న దుకాణాల సముదాయాలు గతంలో వివిధ టెండర్లలో పాల్గొన్న వ్యక్తులకు కేటాయించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. అదేవిధంగా దేవస్థాన అధికారులకు సెల్ఫోన్ టెండర్ దారుడు కొండపైన తనకు మరోక షాపును కేటాయించాలని ధరకాస్తు చేసినట్లు సమాచారం. ఈ విధంగా వివిధ రూపాలలో టెండర్లలలో పాల్గొన్న వ్యక్తులకు షాపులను కేటాయింపు చేస్తే దేవస్థానం పూర్తిగా ఆర్థిక సష్టాలోకి వేలె అవకాశం ఉందంటున్నారు స్థానికులు గత ప్రభుత్వ పాలనలో కొండ కింద ఇరువైపులా రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన వారికి కూడా కొండపైన తాత్కాలిక దుకాణాలు కేటాయించాలని అధికారులకు విజ్ఞప్తి చేసినా ఫలితం లేకపోయింది. కాగా కొందరు పైరవీలు చేసి లేని షాపులను మరియు ఇతర టెండర్లలో పాల్గొన్న వ్యక్తులకు తాత్కాలిక దుకాణాలు ఇవ్వడం పట్ల స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దేవస్థాన పరిదిలో ఉన్న దుకాణాలకు ఏ విధంగా టెండర్ నోటిఫికేషన్ ద్వారా కేటాయిస్తున్నారో అదేవిధంగా కొండపై ఉన్న దుకాణాలకు సైతం టెండర్ ప్రక్రియ చేపట్టాలన్నారు. తద్వారా దేవస్థానానికి ఆదాయం పెరగడం పాటు కొత్తవారికి అవకాశాలు దక్కుతాయని అన్నారు. త్వరలో కొండపైన ఉన్న తాత్కాలిక దుకాణాల గడువు ముగుస్తున్నందున టెండర్ల ప్రకటన జారీ చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఇప్పటికైనా కొండపైన ఉన్న తాత్కాలిక దుకాణాల సముదాయాలపై, వారు చెల్లించే ఆదాయ వ్యవహారాలపై దృష్టి సారించాలని స్థానికులు అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి అధికారులను పిలిచి గణేష్ నవరాత్రుల సంబంధించి భువనగిరి పెద్ద చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు రత్నాపురం శ్రీశైలం మాట్లాడుతూ వర్షాకాలం వర్షాలు విపరీతంగా కురుస్తున్న సందర్భంగా భువనగిరి పెద్ద చెరువు వద్ద పెద్ద ఎత్తున నీళ్లు రావడం జరిగింది. కాబట్టి అధికారులను పిలిపించి బోనగిరిలో సుమారు 300 విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగింది కావున అన్ని విగ్రహాలను పూర్తి నిమజ్జనం జరిగేటట్టుగా ఏర్పాట్లను నిర్వహించాలని ప్రత్యేకంగా ఎమ్మెల్యే కి అధికారులకు తెలియజేయడం జరిగింది.ప్రత్యేకంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పందించి అధికారులతో మాట్లాడినా సందర్భంగా అధికారులు స్పందించి అవసరమనుకుంటే పెద్ద చెరువు వద్ద వెహికల్ దిగబడకుండా వన్ ఫీట్ తో సిసి రోడ్డు కూడా అవసరం అనుకుంటే వేసి భువనగిరి గణేష్ ఘాట్క ఉండేలా ఏర్పాటును చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రత్యేకంగా ఎమ్మెల్యే గారికి బోనగిరి గణేష్ ఉత్సవ సమితి నుండి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి గణేష్ ఉత్సవ సమితి సలహాదారులు సురవి శ్రీనివాస్ గౌడ్, దేవరకొండ నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ చందు, రాల బండి కృష్ణ చారి, ఉపాధ్యక్షులు నామోజు రాజు,తాడూరి రాజ్ కుమార్, ట్రెజరర్ ఓకల రవీందర్, కానుగంటి ప్రేమ్ కుమార్,గాయబాక పృథ్వి ఎర్రబెల్లి నాగరాజు కనుకుంట్ల రమేష్, గిసా కొండల్ తదితరులు పాల్గొన్నారు.



## కారేపల్లిలో ముంపునకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్సీ మధు

వాయిస్ టుడే: బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ తాతా మధు తదితర ప్రముఖులు ఖమ్మం జిల్లా కారేపల్లి క్రాస్ రోడ్డులో తరచూ ముంపునకు గురవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.వర్షాకాలంలో తరచూ విశ్వనాథపల్లికి వెళ్లే రోడ్డు,ఎర్రమ్మ గుడి సమీపాన ఉన్న తమ ఇండ్లు ముంపునకు గురై తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎంపీ రవిచంద్ర,ఎమ్మెల్సీ మధులకు స్థానిక నాయకులు వివరించారు.సమస్య తీవ్రత గురించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని రవిచంద్ర,మధులు వారికి హామీనిచ్చారు.



## సైదాపూర్ చెరువులో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: వరుణదేవుడు కరుణించి గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు ,వంకలు చెరువులు ,నిండి జలకలను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట మండలం సైదాపూర్ గ్రామ చెరువు అలుగు పారుతుండగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు, గంగమ్మకు సారే చీర సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

## ఆలేరు ప్రజలు సుఖశాంతులతో ఉండాలని విఘ్నేశ్వరునికి పూజలు : బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణంలోని 12వ వార్డు లో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుని ప్రధమ పూజలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 సంవత్సరాలుగా ప్రతి వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రథమ పూజ రోజు ఇక్కడే పాల్గొంటున్నారని తెలిపారు. ఆలేరు ప్రజలు తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని స్వామివారి దయతో ఆలేరు అభివృద్ధి ముందుకు సాగుతుందని అన్నారు. నవరాత్రులు పిల్లలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి సంతోషంగా చేసుకోవాలని అన్నారు. అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.







# స్మశాన వాటికకు దారి ఎక్కడ ???

**సంవత్సరం గడిచిపోయిన పునరుద్ధరణకు నోచుకోని దారి......**

**భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బంది పడుతున్న ప్రజలు, రైతులు...**

దంతాలపల్లి ఆగస్టు28(వాయిస్ టుడే):- గత కెసిఆర్ ప్రభుత్వం హయాంలో చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద వాటర్ సర్కులేషన్ కోసం కొన్ని మండలాలకు కలిపి ఒకచోట భారీ ఎత్తున వాటర్ సంపులు, వాటర్ ట్యాంకులు నిర్మించి ఆయా చుట్టుపక్కల ఉన్నటువంటి గ్రామాలకు భగీరథ నీళ్లను పంపించేవారు. అదేవిధంగా దంతాలపల్లి మండలంలోని బొడ్లాడ గ్రామానికి చెందిన కొండలమ్మ గుట్టపై ట్యాంకు నిర్మించి సంపు నిర్మించారు. గతంలో ఉన్నటువంటి కొండలమ్మ గుట్టకున్న రహదారిని తీసేసి కొత్తగా గ్రామం నుండి కొండలమ్మ గుట్ట పై ఏర్పాటు చేసిన భగీరథ వాటర్ సంపు వరకు సిసి రోడ్ నిర్మించారు. అయితే నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే కొండలమ్మ చెరువు వరద ఉధృతికి తట్టుకోలేక గతంలో రోడ్డు కొట్టుకపోవడం జరిగింది.దానిని తూతూ మంత్రంగా పునర్నిర్మాణం చేసి చేతులు దులుపుకొన్నారు అధికారులు. అయితే గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు వరద ఉధృతికి సీసీ రోడ్డు రెండు చోట్ల గండిపడి సిసి రోడ్,రోడ్ కు ఇరువైపుల ఉన్న చెట్లు కొట్టుకు పోయి రోడ్డుపై రాకపోకలు నిలిచి పోయాయి. ఈ గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు దారి ఇదే కావడంతో గ్రామంలో ఎవరు మరణించిన స్మశాన వాటికకు తీసుకువెళ్లలేక ప్రైవేట్ స్థలాలలో దహన సంస్కారాలు నిర్వహించుటకు గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతూనే ఉన్నారు.గ్రామంలో ఎవ్వరైనా మరణిస్తే స్మశానవాటిక దగ్గర కు వెళ్లలేక వేరే ప్రయివేటు స్థలాల్లో ధానసంస్కారాలు చేయలేక గత సంవత్సరం కాలం ముందునుండే నరకయాతన అనుభవిస్తున్న కుటుంబాలు చాలానే ఉన్నాయని గ్రామస్థులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్ నుండి స్మశాన వాటికకు భగీరథ ట్యాంకు మరియు గ్రామ రైతుల వ్యవసాయ భూములు కూడా అటువైపే ఉండడంతో ప్రజల రాకపోకలకు చాలా ఇబ్బందికరమైన అవస్థలు ఏర్పడ్డాయని, ఈ విషయంపై మిషన్ భగీరథ అధికారులకు ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వాళ్ల దృష్టికి తీసుకువెళ్లిన ఇప్పటివరకు స్పందన లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు అనుభవించవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు వాపోతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈవిషయం పై వెంటనే స్పందించి మిషన్ భగీరథ,ప్రభుత్వ అధికారులతో చర్చించి తక్షణమే రోడ్ పునర్నిర్మాణ పనులు చేపట్టి మా ఈ సమస్యను పరిష్కరించాలని బొడ్లాడ గ్రామ ప్రజలందరూ కోరుచున్నారు.

## మొరాయించిన ఆర్టీసి ఎలక్ట్రిక్ బస్సు

### కాజీపేట చౌరస్తాలో ట్రాఫిక్ జాం..




కాజీపేట, వాయిస్ టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రికల్ బస్సులు రోజుకు ఎక్కడో ఒక దగ్గర సాంకేతిక లోపం తలెత్తి ఆగిపోతున్నాయి. గురువారం హైదరాబాద్ నుండి హనుమకొండ కు వస్తున్న TG 03 T1256 అనే ఎలక్ట్రికల్ బస్సు కాజీపేట చౌరస్తా సిగ్నల్స్ కు దగ్గరలో ఒక్కసారిగా ఆగి మొరాయించింది. దీంతో సుమారు అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. అరగంటకు పైగా బస్సు కదలకపోవడంతో ప్రయాణికులు చేసేది ఏమిలేక బస్సు దిగి వెళ్లిపోయారు. హనుమకొండ డిపో నుండి టెక్నిషియన్లు వచ్చి ఎంత ప్రయత్నించిన బస్సు కదలలేదు. ట్రాఫిక్ పోలీసులు వచ్చి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ విధంగా ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ఎలక్ట్రికల్ బస్సులు సాంకేతిక లోపం తలెత్తి ఆగిపోతున్నాయి. ఎలక్ట్రికల్ బస్సుల్లో సాంకేతిక లోపం ఎక్కడ వస్తుందో గుర్తించి సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి

**హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్**

**జేఎన్ఎస్ స్టేడియంలో తాత్కాలిక స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాట్ల పరిశీలన**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్, క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలు, విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ తో ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి కలెక్టర్ చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఈ.ఈ సురేష్, నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ, వాయ: పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచడం గతదితర అంశాలపై విద్యాశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు నమోదు, పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల నమోదైన విద్యార్థుల సంఖ్య వివరాలను డీఈవో వాసంతి, వివిధ మండలాల ఎంఈఓ లు జిల్లా కలెక్టర్ కు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల రోజువారి ముఖ గుర్తింపు హాజరు శాతాన్ని పెంచాలన్నారు. పాఠశాలకు రాని విద్యార్థుల గైర్హాజరుకు గల కారణాలను తెలియజేయాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంఈఓ లు, ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టితో కృషి చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ సరైన రీతిలో నమోదు చేయాలన్నారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థి ని పరిశీలించి అభ్యసన సామర్థ్యాలను గురించి ఉపాధ్యాయులు అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యకు సంబంధించిన పలు అంశాలపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో వివిధ మండలాల ఎంఈవోలు, సమగ్ర శిక్షణ కోఆర్డినేటర్లు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనీవినీ ఎరగని రీతిలో నియోజకవర్గంలో అభివృద్ధి

**పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**ఉన్నతాధికారులతో కలిసి వరద ప్రాంతాల పరిశీలన**

**క్యారం బోర్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు, నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ గురువారం 58 వ డివిజన్ పరిధిలోని స్నేహ నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఏబీసీలుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు. వర్షాలలో సైతం నగరంలో ఒకటి రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు. నిన్నటి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు 57 వ డివిజన్ గోకుల్ నగర్ ప్రాంతంలో నగర కమీషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారుల తో కలసి వరద ప్రాంతాలను పరిశీలించారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉండే ప్రాంతాలకు గుర్తించి పరిష్కార మార్గాలను చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**క్యారం బోర్డులను పంపిణీ చేసిన నాయిని..**

జిల్లా సోషల్ మీడియా ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలకు (డివిజన్ కి రెండు చొప్పున) క్యారం బోర్డ్ లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి అందజేశారు. సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వ పథకాలు ప్రచారం చేస్తూ ప్రజలకు విషయ పరిజ్ఞానంలో చేరువచేస్తూ సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషం అని ఎమ్మెల్యే నాయిని అభినందించారు. వినాయక మండపాల్లో భక్తిభావంతో పాటు అడవిడుపు కోసం ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా చూడాలని, విద్యుత్తు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు బంక సరళ సంపత్, సోషల్ మీడియా ప్రతినిధులు నిహాల్, కార్యకర్తలు, భక్తులు, యువకులు పాల్గొన్నారు.





## బషీర్‌బాగ్ అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం

తొర్రూరు, ఆగస్ట్ 28 వాయిస్ టుడే : తొర్రూరు మండలం కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద గురువారం విద్యుత్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ,సిపిఐఎం ఎండి యాకూబ్, బంధు మహేందర్ సంయుక్తంగా మాట్లాడుతూ ఈ రోజుకి బషీర్బాగ్ విద్యుత్ పోరాటం జరిగి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంలో అమరులైన వీర విప్లవయోధులను స్మరిస్తూ వారికి ఘనమైన నివాళి అర్పిస్తున్నాము. వారి త్యాగాల వల్లే విద్యుత్ సంస్కరణల వ్యతిరేక పోరాటం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. 2000సం లో కమ్యూనిస్టు పార్టల ఆధ్వర్యంలో విధ్యుత్ చార్జీ లను తగ్గించాలని, ప్రజా వ్యతిరేక సంస్కరణలను రద్దు చేయాలని అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా నెలల పాటు అనేక రూపాల్లో చారిత్రాత్మక పోరాటం సాగించి చలో హైదరాబాద్ కార్యక్రమంలో లక్షలాదిగా తరలి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను చూసి ఉద్యమాన్ని అణిచివేయాయాలనే కుట్రలో భాగంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో బషీర్బాగ్లో లో జరిపిన పోలీస్ కాల్పుల్లో వేల మందికి లాఠి దెబ్బలు, వందల మందికి తూటాలు దిగి ,కామ్రేడ్ బాలస్వామీ, కామ్రేడ్ రామకృష్ణ, కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి లు అమరులై నేటికీ సరిగ్గా 25 ఏళ్ళు అవుతున్న సందర్బంగా వారికి ఘనణమైన నివాళి అర్పిస్తూ, స్మరిస్తూ వారి ఆశయ సాధనలో పయనిద్దామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, సిపిఎం మండల నాయకులు వెంకట్ రెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి జమ్ముల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి ముద్దరబోయిన వెంకన్న, పసుల యాకయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతుల రాస్తారోకో

తొర్రూరు, ఆగస్ట్ 28 వాయిస్ టుడే : యూరియా కోసం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో రైతులు సుమారు గంటసేపు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. గురువారం యూరియా కోసం డివిజన్ కేంద్రంలోని సొసైటీ కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో రైతులు చేరుకున్నారు. యూరియా స్టాక్ రాలేదని సొసైటీ సిబ్బంది సమాధానం చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో వల్ల వాహనాల జాతీయ రహదారి ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలబడి, పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. దీనితో తొర్రూర్ ఎస్ఐ ఉపేందర్ , తహసిల్దార్ శ్రీనివాస్, ఏవో రాంనర్సయ్య అక్కడికి చేరుకొని రైతులతో మాట్లాడారు. సొసైటీ పరిధిలో యూరియా స్టాక్ రాలేదని, స్టాక్ రాగానే రైతులకు యూరియా పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు రైతుల నుంచి ఆధార్ కార్డు, పట్టా పాసుపుస్తకం జిరాక్స్ ప్రతులను తీసుకున్నారు. సొసైటీ పరిధిలోని సోమవారం, హరిపిరాల, తొర్రూరు ఎరువుల కేంద్రాల్లో ఎక్కడికక్కడే యూరియా పంపిణీ చేస్తామని, ఏఈఓ ల ద్వారా యూరియా రాగానే సమాచారం ఇచ్చి ఇప్పటివరకు యూరియా తీసుకొని రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. దీనితో రైతులు శాంతించి వెళ్ళిపోయారు.



## విద్యుత్ పోరాట అమరవీరుల ఆశయాలు సాధిద్దాం

తొర్రూరు , ఆగస్ట్ 28 వాయిస్ టుడే : గత 25 సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి టిడిపి ప్రభుత్వం భారీగా పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని సాగించిన పోరాటంలో నేలకొరిగిన అమరవీరుల ఆశయాలను సాధిద్దామని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు వ్యతిరేక పోరాట అమరవీరులైన విష్ణువర్ధన్ , బాలస్వామి, రామకృష్ణ చిత్రపటానికి గురువారం బస్టాండ్ ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జోహార్ అర్పించారు.అనంతరం వీరన్న మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు అనుకూల విధానాలపై తెలుగు ప్రజలు సాగించిన గొప్ప తిరుగుబాటు అని అన్నారు. బహుళజాతి కంపెనీల ఆదాయాలను పెంచడానికి నాటి చంద్రబాబు తెలుగు ప్రజలపై కరెంటు చార్జీల రూపంలో మోయలేని భారాన్ని నిరసిస్తూ మూడు నెలల నిరంతర పోరాటం సాగిందని అన్నారు. అందులో భాగంగా 2020 ఆగస్టు 28న హైదరాబాదులోని బషీర్బాగ్ వద్ద 50,000 మంది ర్యాలీగా వస్తుంటే వారిపై కాల్పులు జరిపారని ముగ్గురు చనిపోగా వందలాదిమంది క్షతగాత్రులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇనుపకంచలు వేసి గుర్రాలతో తొక్కించటం టియర్ గ్యాస్ వాటర్ క్యాన్లతో దాడి చేసి అమాయకులైన వందలాదిమందిపై కేసులు నమోదు చేశారని అన్నారు. ఆ పోరాటంలో మరణించిన విష్ణువర్ధన్ బాలస్వామి రామకృష్ణులు తెలుగు ప్రజల చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. నేడు కేంద్రంలోని బిజెపి,రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు మరిచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బషీర్బాగ్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రజానికం వర్గ పోరాటాలలో సమీకృతులై పాలకవర్గాలకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ నాయకులు గజ్జి యాకయ్య, వెంకన్న, వెంకటయ్య, సాయిలు, నరేష్ ,లక్ష్మి , విజయ, వెంకటమ్మ ,నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 29 ఆగష్టు 2025



## గోదావరి నది కరకట్ట వద్ద గణేష్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 28: గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనోత్సవానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పాటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరి నది కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు.అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారుతున్న క్రమంలో పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.గోదావరి నదీ ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవరూ రాకూడదని సూచించారు.ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులకు సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలియజేశారు.నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకొని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు వారి సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం సీఐ నాగరాజు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




## ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన సిపిఎం పార్టీ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 28: ప్రజల సమస్యల్ని ఎమ్మెల్యే దృష్టికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల్ని వినతి పత్రం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరరావుకు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరిగింది,సారపాక ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కి సిసి రోడ్లను సుందరయ్య నగర్ మే డే కాలనీలో ఇంకా మిగిలిపోయిన వాటిని కూడా సిసి రోడ్లు వేయాలని కోరారు

వెంటనే ఎమ్మెల్యే తప్పనిసరిగా సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు మంచినీళ్లు సమస్య కరెంటు సమస్య కూడా పరిష్కారం చేస్తామని అన్నారు, అయితే ఎవరైనా ఒకేసారి చేయలేరని దబ దబా లుగా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావు ఇచ్చిన మాటని నిలబెట్టుకునే మనస్తత్వం ఉన్న ఎమ్మెల్యే అని అన్నారు. వెంటనే పంచాయతీ రాజు డి వెంకటేశ్వరరావుని అట్లనే ఏఇ చారి ని ఇతర సమస్యల పైన గ్రామపంచాయతీ సెక్రెటరీ మహేష్ ని పిలిసి ఈ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశాలు ఇచ్చిన ఎమ్మెల్యే, వెంటనే పరిష్కారం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.కె అబిదా బత్తుల గోపాలరావు కౌవులురి నాగమణి చంద్ర శ్రీదేవి సుజాత, బత్తుల ద్రౌపతి రాధా లక్ష్మి రేణుక కుమారి దుర్గ తదితరులు పాల్గొన్నారు



## అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు-28 వాయిస్ టుడే : నిత్యం కురుస్తున్న అధిక వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సుల్తానాబాద్ ఎస్సై సిహెచ్ శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం మండలం లో విస్తృతంగా పర్యటించిన, అనంతరం మాట్లాడుతూ, మానేరు పరివాహక ప్రాంతం ఉధృతంగా ప్రవహిస్తుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ లోని లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తే అవకాశం ఉన్నందున మానేరు పరివాహక ప్రాంతంలో ఉన్న గ్రామల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలెవరు వాగు దాటే ప్రయత్నాలు చేయవద్దని రైతులు పొలాలకు వెళ్లేవారు అప్రమత్తంగా ఉండాలని ఇసుక కొరకు ట్రాక్టర్లు ఓనర్లు డ్రైవర్లు ఎవరు మానేరు వాగు లోకి వెళ్ళవద్దని అలాగే చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని బర్ల, గొర్ల మేకల కాపర్లు రైతు కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అధిక వర్షాల ద్వారా ప్రాణ ఆస్తి నష్టాలు వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని, శిథిల అవస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు నివసించవద్దని మానేరు పరివాహక ప్రాంతం చుట్టుపక్కల ఉన్నవారు సురక్షిత ప్రాంతాలలో ఉండాలని సూచించారు. ప్రజలు ఎవరు కూడా అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటకు రాకూడదని కోరారు..







# కల్లుగీత సొసైటీలు, టి ఎఫ్ టి గ్రామాలకే మద్యం షాపులలో రిజర్వేషన్స్ కల్పించాలి

### ఇచ్చిన మాట ప్రకారం 25% ఇవ్వాలి.

### ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలి.

హైదరాబాద్, ఆగస్టు 28(వాయిస్ టుడే ప్రతినిధి). . రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పిస్తూ తెచ్చిన మద్యం పాలసీ వల్ల గీత కార్మికులకు ఏమి ప్రయోజనం లేదు. సొసైటీ, టి ఎఫ్ టి గ్రామాలకు ఇవ్వాలి. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాంనగర్ లోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం లో వారు మాట్లాడుతూ మద్యం షాపులలో రిజర్వేషన్స్ పెంచితే ప్రభుత్వానికి లాభం తప్ప నష్టం ఉండదన్నారు.మద్యం షాపుల టెండర్లలో గౌడులకు 15% ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్స్ గత టీఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గౌడులకు 25 శాతం పెంచుతామని చెప్పిందని ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు.

మద్యం వల్ల కల్లుగీత వృత్తి దెబ్బ తింటుందని గత టిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ చొరవతో మద్యం వేలం పాటల్లో గౌడులకు 15% రిజర్వేషన్స్ కల్పించారు. ఫలితంగా 392 మంది ఉపయోగించుకున్నారు కానీ దీని వల్ల ఇచ్చిన ఉద్దేశం నెరవేర లేదన్నారు. కల్లుగీత సొసైటీలకు, టి ఎఫ్ టి గ్రామాలకు ఇచ్చినట్లయితే ఆర్థికంగా గీత కార్మికులకు ఉపయోగం జరుగుతుందన్నారు. అందుకని ప్రభుత్వం పునరాలోచించి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు.

బేవరేజెస్, డిస్టలరీస్, బాటిలింగ్ తదితర మద్యం ఉత్పత్తి రంగంలో కూడా రిజర్వేషన్స్ కల్పిస్తే సొసైటీలు బలోపేతం అవుతాయని గీత కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రమాదానికి గురైన గీత కార్మికులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు వెంటనే విడుదల చేయాలని, ప్రమాద నివారణకు వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన కొత్త వారికి పెన్షన్ అమలు చేయాలని, నందనములోని నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించాలని మరియు ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గీత కార్మికులు పోరాటానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమస్యలపై సెప్టెంబర్ లో అన్ని జిల్లాలలో సదస్సులు నిర్వహించాలని తీర్మానించడం జరిగింది. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు.... కార్యదర్శులు... పాల్గొన్నారు.



## కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తుల వినతి

### ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఆగస్టు 28 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలోని రేగడి మద్దికుంట గ్రామంలో దుబ్బ పల్లి వద్ద కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈ రహదారి వెంట నిత్యం పంట పొలాలకు వెళ్లే రైతులు ఇతర పనులు నిత్యం ప్రజలు రాకపోకలు కొనసాగిస్తుంటారు.ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు క్రింది నుండి మంచినీటి పైప్లైన్ ఉండడంతో పైప్ లైన్ లీకై వర్షాలకు, పైప్ లైన్ లీకై మట్టి కొట్టుకుపోయి గొయ్యి ఏర్పడిందని అటునుండి వెళుతున్న స్కూల్ బస్సు గొయ్యిలో దిగబడడంతో ఒకేసారి గొయ్యి ఏర్పడిందని తక్షణమే ఎంపీడీవో దివ్య దర్శన్ రావు దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి నూతన పైప్ లైన్ నిర్మాణం చేపట్టారని, ఈ ప్రాంతం గుండా వర్షాకాలంలో నీరు ప్రవహిస్తుందని దాని ద్వారా రోడ్డు క్రింది మట్టి కొట్టుకుపోయి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని తక్షణమే ఉన్నత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణం చేపట్టాలని వేడుకున్నారు. ఈ రహదారి గుండా ఉప్పరపల్లి నుండి సుల్తానాబాద్ వైపు వెళ్లే వాహనాలు అలాగే రేగడి మద్దికుంట నుండి పెద్దపల్లి వెళ్లే వాహనాలు నిత్యం ప్రయాణం సాగిస్తాయని విద్యార్థులకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ విద్యార్థి సంఘం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్, గ్రామస్తులు రైతులు కోరుతున్నారు..

## పాలిగాన్ మిల్లింగ్ మెషిన్ ను ప్రారంభించిన సింగరేణి డైరక్టర్ డి.సత్యనారాయణ రావు




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 28బీ సింగరేణి కార్పొరేట్ పరిధి లో గల మెయిన్ వర్క్ షాప్ నందు ఏర్పాటు చేసిన అత్యాధునిక సిఎన్‌సి పాలిగాన్ మిల్లింగ్ మెషిన్ ను గురువారం నాడు సింగరేణి డైరక్టర్ డి.సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సంధర్భముగా సింగరేణి డైరక్టర్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న సిఎన్‌సి పాలిగాన్ మిల్లింగ్ మెషిన్ ను ప్రారంభించుకోవటం చాలా సంతోషకరం అని, ఈ యంత్రం అత్యంత వేగం, కచ్చితత్వంతో కూడిన మెషినింగ్ పరిష్కారాలను అందించేందుకు ప్రత్యేకంగా రూపొందించబడింది అని, ఈ ఆధునిక యంత్రం సహాయంతో హెక్సగాన్, స్క్వేర్ ఇతర పాలిగాన్ ఆకారాలు రెండవ దశ ఆపరేషన్ల అవసరం లేకుండానే తయారు చేయవచ్చు అని తెలిపారు. ఈ మిషన్ ఉపయోగించి మెయిన్ వర్క్ షాప్ లో వివిధ రకాల టాప్ రోలర్ ఆక్సిల్స్ అలాగే రిటర్న్ రోలర్ ఆక్సిల్స్ ని తక్కువ సమయంలో ఎక్కువ ఉత్పత్తిని తయారు చేయడంలో సహాయపడుతుంది అని తెలిపారు. అనంతరం సెంట్రల్ వర్క్ షాప్, మెయిన్ వర్క్ షాప్, 132 కేవి సబ్ స్టేషన్ అధికారులు ఉద్యోగులు అందరూ కలిసి ఈ నెల 31 వ తారీఖున పదవీవిరమణ పొందుతున్న డైరక్టర్ డి.సత్యనారాయణ రావు ని పూల మాలలు, శాలువలు జ్ఞాపికలతో ఘనముగా సత్కరించి, విభాగానికి ముఖ్యముగా కార్పొరేట్ పరిధిలోని మెయిన్ & సెంట్రల్ వర్క్ షాప్ అభివృద్ధికి, సింగరేణి సంస్థలో సోలార్ అభివృద్ధి చేసిన సేవలని కొనియాడారు. ఈ కార్యక్రమములో సింగరేణి డైరక్టర్ డి.సత్యనారాయణ రావు తో పాటు జిఎం సెంట్రల్ వర్క్ షాప్ ఎన్.దామోదర రావు, ఏజిఎం మెయిన్ వర్క్ షాప్ పి.రాజీవ్ కుమార్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్‌టియూసి) %-%కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, అధికారులు, ఉద్యోగులు, అప్రెంటిస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

నాగార్జునసాగర్ ఆగస్టు 28 వాయిస్ టుడే ప్రతినిధి : నాగార్జునసాగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు హిల్ కాలనీ,పైలాన్ కాలనీలోని 40 గణేష్ మండపాలను ఏర్పాటు చేశారు. మండపాల వద్ద ఉదయము సాయంత్రము స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు గణేష్ మండపాల వద్ద రంగురంగులవిద్యుత్ దీపాలతోటి ఎంతో సుందరంగా అలంకరించారు.

గీతా మందిరం వద్ద పైలాన్ కాలనీలోని గీతా మందిరం వద్ద గణేష్ మండపంలో స్వామివారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరవుతున్నారు ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

### గంగపుత్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో

పైలాన్ కాలనీలోని గంగపుత్ర గణేష్ యూత్ ఆధ్వర్యంలో 20వ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు కూడా చేశారు ఈ కార్యక్రమంలో అర్చకులు ఉప్పల శ్రీపాద శాస్త్ర ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పిల్ కాలనీలోని విజయ విహార అతిథి గృహంలో ఏర్పాటు చేసిన గణేష్ ఉత్సవాలలో మేనేజర్ కిరణ్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.











# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## మానేరు జలాలకు కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు

## మధ్య మానేరు రిజర్వాయర్‌లో నీటి మట్టంపై ఆరా

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 28: రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు. బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27. 5టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసిన చేస్తున్న సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే దగ్గరుండి ముమ్మర చర్యలు చేపట్టారని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నీటి పారుదల శాఖ డీఈలు శ్రీనివాస్, అంజయ్య . ఉమ్మడి జిల్లా మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్లు జోగినపల్లి వెంకట రామారావు, వెసిరెడ్డి దుర్గారెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, జెడ్పిటిసి పులి లక్ష్మీపతి గౌడ్, పాల్గొన్నారు.



## కవ్వంపల్లిని పరామర్శించిన మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్సీలు

కరీంనగర్,ఆగస్టు 28(వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మాజీ మంత్రి,కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్,మాజీ ఎమ్మెల్సీలు నారదాసు లక్ష్మణ్ రావు(కరీంనగర్), దరిపెల్లి రాజేశ్వర రావు(జుక్కల్), తెలంగాణ రాష్ట్ర సహకార నూనె గింజలు,పెంపకం దారుల సమాఖ్య చైర్మన్ జంగా రాఘవరెడ్డి పరామర్శించారు.తొమ్మిది రోజుల క్రితం ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగాకరీంనగర్ లోని వాల్మీకి నగర్ లోగల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, దిండిగాల మహేశ్, కర్ర సూర్య శేఖర్,మిడిదొడ్డి నవీన్ కుమార్, భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,ఆ పార్టీ నాయకులు దండు కొమరయ్య,ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,మ్యాడ వెంకటరెడ్డి, గుర్రాల వెంకటరెడ్డి, ఇనుగాల అనిల్, కరివేద మహిపాల్ రెడ్డి,రామగుండం ఎన్టీపీసీ రిటైర్డ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఆరెపల్లి రాజేందర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారు రమేష్, ఎస్ ఎల్ గౌడ్,మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస రావు,పులి కృష్ణ,ఊట్కూరి వెంకట రమణారెడ్డి, కొండల్ రావు,తిరుమల్ రెడ్డి కవ్వంపల్లిని పరామర్శించారు.



## మిడ్ మానేరు వరద ఉదృతి నీ పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 28:సిరిసిల్ల జిల్లా కొదురుపాక వద్ద మిడ్ మానేరు వరద ఉధ్రుతిని పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వరద నీటి ఉధ్రుతి ఎక్కువగా ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కేంద్ర మంత్రి. ముంపు ప్రాంతాల ప్రజలకు అన్ని విధాలా ఆదుకోవాలని అధికారులను కోరిన బండి సంజయ్ కుమార్

## స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ కంపెనీ పోస్టర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్




కరీంనగర్, ఆగస్టు 28(వాయిస్ టుడే): కరీంనగర్‌లో యువ పారిశ్రామికవేత్తలు మరియాల ఆశ్రిత్ స్థాపించిన నూతన స్టార్టప్ కంపెనీ స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ పోస్టర్‌ను కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ ప్రధానంగా బీపీవో సర్వీసులు,డిజిటల్ మార్కెటింగ్ రంగాల్లో ఆధునిక సాంకేతిక పరిష్కారాలను అందించేందుకు కృషి చేయనుంది. ఈ స్టార్టప్ ద్వారా స్థానికంగా యువతకు కొత్త ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా,కస్టమర్‌లకు నాణ్యమైన సేవలను అందించడమే తమ లక్ష్యమని కంపెనీ స్థాపకులు పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్‌లో యువ విద్యార్థులు సాంకేతిక రంగంలోకి ప్రవేశించి స్టార్టప్‌లను స్థాపించడం ఎంతో సంతోషకరమన్నారు.స్మార్ట్‌స్ఫియర్ టెక్నాలజీస్ అభివృద్ధి చెందుతూ మరింత మంది యువతకు ఉపాధి కల్పించాలని ఆశిస్తున్నట్టు తెలిపారు. . ఈ సందర్భంగా కంపెనీ బాధ్యులను కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందించారు.



## హమ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

కరీంనగర్, ఆగస్టు 28(వాయిస్ టుడే): హామ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసినటువంటి విగ్రహాలను నెలకొల్పి దాని నిమర్జనం చేసినప్పుడు కలిగే అనర్థాలను దృష్టిలో పెట్టుకొని మనందరం కూడా మట్టి గణపతిని పూజించాలని అని తద్వారా మనం పర్యావరణ పరిరక్షణకు మన వంతుగా సహకారం అందించిన వాళ్ళమవుతావ్ అని తెలిపారు.మా సంస్థ పక్షాన ఈ రోజు 200 మట్టి గణపతులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు దనపురి సాగర్ కోశాధికారి తిరుపతి సభ్యులు కామినేని మన సాయి, ఏ.రిత్విక్ దేవ్ హిమసాయి ,శ్రీ నయన్ పటేల్ పాల్గొన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర జలాశయాలు సందర్శించిన ఈఎన్సి

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 28: వరద పరిస్థితిపై అధికారులతో సమీక్ష . రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం మానువాడ వద్దగల శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి భారీగా వరద నీరు వస్తున్నాడంటతో ఈఎంసి మధుసూదన్ రావు రాజరాజేశ్వర జలాశయాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా వేములవాడ ఆర్డీవో రాధా బాయ్ , ఎస్ సి సుమతీదేవి ,డి ఈ అంజయ్య, అడిషనల్ ఈఎన్సి సత్యనారాయణ ,ఎంపీడీవో జయశీల, డిప్యూటీ తాసిల్దార్ భూపేష్, వర్క్ ఇన్స్పెక్టర్ రాజేష్ లతో పరిశీలించారు. భారీ వర్షం సందర్భంగా లోతట్టు గ్రామాల ప్రజలు ఆప్రమత్తంగా ఉండాలని కోరారు.



## భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి: ప్రణవ్ బాబు

- అధికారులు తక్షణమే వరద ప్రభావిత ప్రాంతాలపై దృష్టి సారించాలి.
- అధికారులతో నేరుగా ఫోన్‌లో సంభాషించిన ప్రణవ్.
- కాలనీల్లో వరద పరిస్థితి,వర్షాలపై ఆరా
- అవసరమైతే తప్ప బయటికి ఎవరు వెళ్లకూడదు.
- వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా ఉండండి.



హుజురాబాద్ ఆగస్టు 28 (వాయిస్ టుడే): రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో హుజురాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,వరద ప్రభావిత ప్రాంతాలపై అధికారులు దృష్టిసారించాలని సూచించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈ మేరకు గురువారం ఉదయం 2 పట్టణాల కమిషనర్లు,వివిధ మండలాల అధికారులతో ఫోన్ లో సంభాషించారు, వీలైనంత వరకు వరద నీరు నిలవకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు.మరోవైపు వినాయక మండపాల వద్ద నిర్వాహకులు జాగ్రత్తగా వ్యవహరించాలని,కరెంట్ స్తంభాలు ఇతరత్ర సరి చూసుకోవాలనీ,రైతులు కరెంట్ పెట్టే సమయంలో చూసుకోవాలని కోరారు. వాతావరణ అధికారుల సూచన మేరకు మరో మూడు రోజులు భారీ వర్షాల నేపథ్యంలో అవసరమైతే తప్ప ఇంట్లో నుండి బయటికి ఎవరు రాకూడదని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో కాంగ్రెస్ శ్రేణులు కూడా తగిన సహాయక చర్యల్లో పాలుపంచుకోవాలని కోరారు.



## సమస్యల సుడిగుండంలో చిక్కుకపోయిన విద్యారంగం

### జమ్మికుంట లో అస్తవ్యస్తంగా మారిన వసతి గృహాలు

### సంవత్సరాలు గడిచినా మరమ్మత్తులు చేపట్టని భవనాలు - పి డి ఎస్ యు విద్యార్థి పోరుబాట యాత్ర లో వెలుగులోకి వచ్చిన సమస్యలు

జమ్మికుంట ఆగస్టు 28 (వాయిస్ టుడే): ప్రభుత్వ విద్య సమస్యల సుడిగుండంలో చిక్కుకొని విలవిల్లాడుతుందని, జమ్మికుంట పట్టణ ప్రాంతంలో ఉన్న వసతి గృహాలు అస్తవ్యస్తంగా మారిపోయాయని మరమ్మత్తులు లేక శిథిలావస్థలో ఉన్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారని పి డి యస్ యూ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ అన్నారు. పిడిఎస్యు ఆధ్వర్యంలో నిర్వహించే విద్యార్థి పోరుభాట యాత్రలో సందర్భంగా పట్టణంలో వివిధ వసతి గృహాలు సందర్శించిన ఆయన ఈ సందర్భంగా వెలుగులోకి వచ్చిన సమస్యలను పేర్కొన్నారు. ఎస్సీ బీసీ కులాల వసతి గృహాలు మురికి వాడలుగా మారిపోయాయని, మరుగుదొడ్లు శుభ్రంగా లేక ఉన్నవి శిథిలావస్థలో ఉండి విద్యార్థుల కాల కృత్యాలకు ఆటంకం కలుగుతుందని, వర్షాకాలం కావడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదన గురవుతున్నారని తెలిపారు. వర్షాలు తీవ్రమవ్వడంతో వర్షపునీరు వసతి గృహాలలోకి వచ్చి చేరడంతో విద్యార్థులు వసతి గృహాలు కాలిచేయాల్సిన పరిస్థితి దాపురించిందని అన్నారు. కొన్ని ఏళ్ల సంవత్సరాల నుండి భవనాలకు రంగులు లేక పాకురు పట్టి భవనాలు కల తప్పాయని అన్నారు. కనీసం విద్యార్థులకు సురక్షిత మంచినీటి లేని పరిస్థితి ఉందని తెలిపారు. జమ్మికుంట బీసీ స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ అద్దె భవనంలో కొనసాగుతుందని విద్యార్థులకు సొంత భవనం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. దారుణంగా వసతి గృహాలు,కళాశాలలు ఉంటే ప్రభుత్వం మాత్రం ఏమాత్రం సరిపడ నిధులు కేటాయించకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందని వారు అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం విద్యారంగానికి తగిన నిధులు కేటాయించాలని అన్నారు. ఇప్పటికే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు విడుదల చేయాలని,ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని, పాఠశాలలో నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్న ఉంచాలి. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల్ పిడిఎస్యు నాయకులు రాహుల్ ఋుతుకేశ్వర్ , రిత్విక్ ,వినయ్ ,అనిల్ కుమార్ , శివకుమార్, హరిప్రసాద్ ,ప్రశాంత్ హరీష్ , ప్రశాంత్ , అజయ్ , విష్ణువర్ధన్ , సిద్దు ,సాత్విక్ , నగేష్ , అనిల్ ,మహేష్ ,సాయి కృష్ణ ,సదానందం,రాజ్ కుమార్ ,అభిజిత్ ,మారుతి ,రాకేష్, అఖిల్ ,నరేష్, జస్వంత్ ,నాగేష్ ,హరినాథ్ ,విష్ణు, బన్నీ, వంశీ, జీవన్ తరులు పాల్గొన్నారు.



## రాజరాజేశ్వర జలశయానికి భారీ వరద నీరు

### 97 వేల ఎనిమిది వందల యాభై క్యూసెక్కుల ఇన్ఫ్లో

### 55350 క్యూసెక్కుల ఔట్ ఫ్లో

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని మాన్వాడ శ్రీ రాజరాజేశ్వరి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో 17 గేట్లు ఎత్తి ఎల్ఏండి కి నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. 12 గేట్లు 1.50 మీటర్లు,5 గేట్లు మీటరు మేర ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. గత రెండు రోజులుగా కామారెడ్డి నిజామాబాద్ జిల్లాల లో భారీ వర్షాలు పడుతుండడంతో రాజరాజేశ్వర జలాశయానికి భారీగా వరద నీరు వస్తుంది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎగువ మానేరు ఉగ్రరూపం దాల్చడంతో 82,350 క్యూసెక్కుల నీరు రాజ రాజేశ్వర జలాశయానికి వస్తుండగా ఎస్సారెస్పీ ,గాయత్రి పంపు హౌస్ నుండి 15500 క్యూసెక్కుల నీరు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. 17 గేట్ల ద్వారా ఎల్ఎండికి 45635 క్యూసెక్కులు ,ప్యాకేజీ 10 ద్వారా అన్నపూర్ణ జలాశయానికి 9600 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు తెలిపారు ప్రస్తుతం జలాశయంలో 20.560 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు తెలిపారు. జలాశయం సామర్థ్యం 27.55. ప్రస్తుత నీటి మట్టం 20.560

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 29 ఆగష్టు 2025



## విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు

మామునూరు: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఇష్టపడి చదవాలని, మానసిక ఒత్తిడికి గురికావద్దని వరంగల్ ఎంపీ.డా.కడియం కావ్య సూచించారు. ఖిలావరంగల్ మండలం జక్కలొద్దిలోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలను కలెక్టర్ డా.సత్యశారదతో కలిసి ఎంపీ గురువారం తనిఖీ చేశారు. డార్మెంటరీ, వంటశాల, శౌచాలయాలు, వసతి గృహం ప్రాంగణాన్ని పరిశీలించారు. తరగతిగదిలోని విద్యార్థులతో మాట్లాడారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భవనంపై నుంచి వర్షపు నీరు లీకవ్వడం గమనించి వెంటనే ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. దామెర చెరువును పరిశీలించి నీటి సామర్థ్యం, ఆయకట్టు, విస్తీర్ణం వివరాలను నీటి పారుదలశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రమేష్, నీటిపారుదలశాఖ ఈఈ శంకర్, డీఈ మధుసూదన్, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ప్రిన్సిపల్ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## అలలు ఎగిసే... మది మురిసే

నాగార్జునసాగర్ జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద కొనసాగుతుండటంతో అధికారులు 26 గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గురువారం సాయంత్రం ఆరు గంటలకు అందిన సమాచారం ప్రకారం.. శ్రీశైలం నుంచి 3,18,791 క్యూసెక్కుల నీరు జలాశయానికి వస్తుంది. సాగర్ నుంచి 26 గేట్లను 5 అడుగుల మేరకు ఎత్తి 2,01,604, ప్రధాన విద్యుత్తు కేంద్రం ద్వారా 33,454, కుడి కాల్వ ద్వారా 9,019, ఎస్సెల్బీసీ ద్వారా 2,400, వరద కాల్వ ద్వారా 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నీటిమట్టం ప్రస్తుతం 586.70 అడుగుల వద్ద ఉంది. ఇది 303.9495 టీఎంసీలకు సమానం. సాగర్ ఆయకట్టు ప్రాంతంలో వర్షాలు పడుతుండటంతో ఎడమ కాల్వకు నీటి విడుదలను నిలిపివేసినట్లు అధికారులు తెలిపారు.



## ఒక్క ఫోన్ కాల్.. 9 మంది సురక్షితం

ఖమ్మం: వరద నివారణ చర్యల్లో భాగంగా ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం సిబ్బంది అప్రమత్తతతో కామారెడ్డి జిల్లాకు చెందిన తొమ్మిది మంది ప్రాణాలతో బయటపడ్డారు. కంట్రోల్ రూం సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం యాదారానికి చెందిన సైనికుడు(హవాల్దార్) వికాస్, ఐదుగురు స్నేహితులు కలిసి చెరువు ఆవల ఉన్న కోళ్లఫారానికి, మరో ముగ్గురు దేవాలయంలో పూజల నిమిత్తం బుధవారం అలుగు దాటి వెళ్లారు. మధ్యాహ్నం తరువాత అలుగు ధ్వంసమైందని తెలుసుకున్నారు. తిరిగి వచ్చేలోపు ప్రవాహ ఉధ్ధృతి పెరిగింది. వాగు దాటి బయటకు రాలేక ఆందోళనకు గురయ్యారు. వికాస్ తన బంధువు రమేశ్‌కు సమాచారం అందించటంతో ఆయన ఓ యాప్‌లోని నంబర్ల ఆధారంగా ఫోన్లు చేశారు. అన్నీ బిజీ రాగా.. ఖమ్మం జిల్లా కంట్రోల్ రూం నంబర్‌కు ఫోన్ కలవటంతో విషయం చెప్పారు. ఇక్కడి సిబ్బంది స్పందించి కామారెడ్డి రూరల్ సీఐ రామన్‌కు సమాచారం చేరవేశారు. బుధవారం అర్ధరాత్రి దాటాక అక్కడికి చేరుకున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది చీకటిగా ఉండటంతో వెళ్లలేకపోయారు. గురువారం తెల్లవారుజామున తొమ్మిది మందిని పడవల్లో క్షేమంగా తీసుకొచ్చారని ఖమ్మం కంట్రోల్ రూం సమన్వయకర్త పర్వతనేని రజిత తెలిపారు. తమ ప్రాణాలు రక్షించినందుకు ఖమ్మం, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు, కంట్రోల్‌రూం, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందికి బాధితులు ధన్యవాదాలు తెలిపారు.



## గోదావరి వరద దోబూచులాట

భద్రాచలం: భద్రాచలం వద్ద గోదావరి వరద దోబూచులాడుతోంది. నీటిమట్టం హెచ్చుతగ్గులకు గురవుతూ తీరప్రాంత వాసుల కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. 20న ఉదయం 8.15 గంటలకు 43 అడుగులు రావడంతో మొదటి ప్రమాద హెచ్చరిక అమల్లోకి వచ్చింది. రాత్రి 10 గంటలకు 48 అడుగుల వరద నమోదు కావడంతో రెండో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఒకేరోజు రెండు ప్రమాద హెచ్చరికలు జారీ కావడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. 21న సాయంత్రం 4కి 51.9 అడుగులకు చేరి తర్వాత తగ్గుముఖం పట్టింది. బుధవారం 30 అడుగులు ఉండగా గురువారం ఉదయం 4 గంటలకు 29 అడుగుల నీటిమట్టం ఉంది. తర్వాత క్రమంగా పెరుగుతూ సాయంత్రం 6 గంటలకు 38.6 అడుగులకు చేరింది. క్రమంగా తగ్గుతూ రాత్రి 11 గంటలకు 37.1 అడుగులకు చేరింది. కొంతమేర నీటిమట్టం తగ్గినా గోదావరి తీరం వెంట నమోదైన వర్షపాతంతో పాటు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద కారణంగా మళ్లీ నీటిమట్టం పెరిగే వీలుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# ప్రజా పాలనలో గాలికి వదిలేసిన స్తంభం పెల్లి హై లెవెల్ వంతెన

## వర్షానికి తెగి రాకపోకలు నిలిచిపోయిన గంజి వాగు

వాయిస్ టుడే ప్రతినిధి పోయినపల్లి ఆగస్టు 28: ప్రజా పాలనలో బోయిన్పల్లి వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న గంజి బాబు బ్రిడ్జి నిర్మాణ పనులు గాలికి వదిలేసారని స్తంభం పల్లి గ్రామస్తుడు అక్కనపల్లి కరుణాకర్ అన్నారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం స్తంబంపల్లి గ్రామంలో హై లెవెల్ వంతెన నిర్మాణం కోసం గత ప్రభుత్వంలో చొప్పదండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ కోటి 80 లక్షలతోని నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు మొదలుపెట్టారని ఒక కోటి వరకు పిల్లర్స్ లెవెల్ వర్క్ జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో కచ్చి 20 నెలలు గడుస్తున్న అట్టి బ్రిడ్జి నిర్మాణం పనులు గాలికి వదిలేయడం జరిగిందనీ అన్నారు. బ్రిడ్జి పనులు నిలిపివేసి 16 నెలలు గడుస్తున్న , ఇట్టి సమస్యపై కలెక్టర్ చుట్టూ, స్థానిక ఎమ్మెల్యే చుట్టూ పలుమార్లు తిరిగి వినతి పత్రం ఇచ్చిన ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు

ఎలాగైనా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి చిన్నపాటి వర్షం పడితే కల్వర్టు తెగిపోయి రెండు నియోజకవర్గ ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మే నెలలో స్తంభంపల్లి నుండి కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేయడం జరిగింది, అదేవిధంగా బైకు ర్యాలీ చేయడం జరిగింది, ధర్నాలు రాస్తారో కాలు, వినతి పత్రాలు ఇలా ఎన్నో కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు



స్పందించిన కలెక్టర్, ఎమ్మెల్యే , బ్రిడ్జి వద్దకు వచ్చి పరిశీలించి తక్షణమే పనులు మొదలు చేస్తామని చెప్పేసి హామీ ఇవ్వడం జరిగింది. అయినా కూడా రెండు నెలలు గడుస్తున్నా ఇలాంటి పనులు మొదలు కాకపోగా, తాత్కాలికంగా చేసిన రోడ్డు నిర్మాణం పైన అయినా మరమ్మత్తులు చేయకపోవడం, కనీసం ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనంగా కనబడుతుందని

ఇంత ముందస్తు సమస్యను స్థానిక ఎమ్మెల్యే కు వివరించి చెప్పిన ఎలాంటి స్పందన లేకపోవడం వలన, ఈరోజు కురిసిన వర్షానికి కల్వర్ తెగిపోవడం జరిగింది.

ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వలన ఇలాంటి పరిస్థితులు ఏర్పాటు కాబట్టి ఇట్టి సమస్యకు కారణం స్థానిక ఎమ్మెల్యే అని పేర్కొన్నారు

ఈ సమస్యకు పరిష్కారం దొరికేంతవరకు గర్భిణీ స్త్రీలకు ఒక గైనకాలజిస్ట్ డాక్టర్ను, ఒక జనరల్ ఫిజీషియన్ ను స్తంభంపెల్లి గ్రామంలో అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే కు సూచిస్తున్నామని ఇట్టి బ్రిడ్జి పనులు నిర్లక్ష్యం కేవలం కాంట్రాక్టర్కు మరియు ఎమ్మెల్యేకు మధ్యలో ఒప్పందం కుదరకనే పనులలో జాప్యం జరుగుతుందని మాకు సందేహం ఉందన్నారు

అదేవిధంగా స్కూల్ పిల్లలు వాళ్ళ చదువు దూరం కాకుండా వారు రోజు స్కూలుకు వెళ్లే విధంగా ట్రావెలింగ్ కూడా స్థానిక ఎమ్మెల్యే గారు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడించింది నామమాత్రపు పనులతో అరకొర పనులు చేపట్టి నిర్లక్ష్యంతో ఎక్కడి పనులు అక్కడే తుంగలో తొక్కేసారు గత ఏడాది నుండి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రాలు ఇచ్చిన ధర్నాలు నిరసనలు చేసిన నిమ్మకు నిరేతన్నట్టు వ్యవహరిస్తున్న ఇప్పటికైనా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గారు దీని మీద దృష్టి సారించి మాకు వెంటనే న్యాయం చేయగలరని వెడుకుతున్నాం లేని పక్షంలో బోయినపల్లి మండల ప్రజలతో ధర్నాకు దిగడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, బిజెపి నాయకులు బొంగాని అశోక్ గౌడ్, బిఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు బత్తిని కమలాకర్ ,అక్కనపల్లి అజయ్ కుమార్ ,సురేష్ కుమార్ ,తంగళ్ళపల్లి లక్ష్మణ్ ,శంకరయ్య ప్రజలు పాల్గొన్నారు



## బండ పడితే బతుకు చిధ్రమే

### కనీస రక్షణ కరువు, నిబంధనల పట్టింపు లేదు

చిగురుమామిడి, 28 ఆగస్టు (వాయిస్ టుడే): మండలంలో కొండలను కొల్లగొడుతూ గ్రానేట్ బండ రాళ్ళను మోసుకెళ్లే లారీల తీరును చూస్తుంటే ప్రజలు జంకుతున్నారు. ఒకటి కాదు, రెండు కాదు మండలంలో గ్రానేట్ క్వారీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న తరుణంలో రోజుకు పదుల సంఖ్యలో వేళా పాళా లేకుండా జనంలో నుండే అత్యంత ప్రమాదకరంగా, ఎటువంటి నిబంధనలు పాటించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న లారీపై బండను తీసుకెళు న్న చిత్రంలో గల విచిత్రం చూడండి, ఒకే వైపు వంగి ఉన్న గ్రానేట్ రాయిని చూస్తే ఎవరికైనా ప్రాణం జల్లుమంటుంది ఎప్పుడు, ఎవరి మీద పడుతుందో అని. గతంలో కూడా క్వారీల నుండి రాళ్లను తరలించేటప్పుడు వాహనాల సామర్థ్యానికి మించి బరువులు ఎక్కించడం, తద్వారా క్వారీల నుండి తీసుకెళ్తున్న బండ రాళ్ళు లారీ పై నుండి రోడ్డు పై పడటం, లారీ సైతం రెండు ముక్కలుగా విడిపోయిన సందర్భాలు ఇలా చాలా ఉన్నాయని, అయినప్పటికీ ఎవరికీ ప్రాణాపాయం జరగకపోవటం అదృష్టంగానే భావించాలంటున్నారు స్థానిక ప్రజలు. అదే విధంగా లారీలో అట్టి రాయిని తీసుకువెళ్లే క్రమంలో ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరు? అని చిగురుమామిడి మండల ప్రజలు బేంబేలెత్తుతున్నారు. ఇన్ని జరుగుతున్నా ప్రజారక్షణకు పాటు పడాల్సిన అధికార యంత్రాంగం "నిమ్మకు నీరెత్తినట్లు"గా చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## టీవీ నటుడు లోబోకు ఏడాది జైలు శిక్ష



రఘునాథపల్లి: రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతితోపాటు పలువురు గాయపడటానికి కారణమైన టీవీ నటుడు ఖయూమ్ అలియాస్ లోబోకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ గురువారం జనగామ కోర్టు తీర్పునిచ్చింది. జనగామ జిల్లా రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్‌ల కథనం ప్రకారం.. 2018 మే 21న ఓ టీవీ ఛానల్ తరపున వీడియో చిత్రీకరణ కోసం లోబో బృందం రామప్ప, లక్నవరం, భద్రకాళి చెరువు, వేయిస్తంభాల ఆలయం తదితర ప్రాంతాల్లో పర్యటించింది. అనంతరం లోబో స్వయంగా కారు నడుపుతూ వరంగల్ నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా.. రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొట్టారు. ఆటోలో ప్రయాణిస్తున్న ఖిలాషాపురం గ్రామానికి చెందిన మేడె కుమార్, పెంబర్తి మణెమ్మలు తీవ్ర గాయాలతో మృతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. కారు కూడా బోల్తా పడటంతో లోబోతో పాటు బృంద సభ్యులకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అప్పట్లో రఘునాథపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇద్దరి మృతికి కారణమైన లోబోకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చినట్లు పోలీసులు వివరించారు.

## ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలి వినాయకునికి వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

కరీంనగర్,ఆగస్టు28(వాయిస్ టుడే): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయాలని కరీంనగర్ లోని టవర్ సర్కిల్ "వినాయకుని"కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అజ్ఞానం తొలగించి,తగిన బుద్ధి చెప్పి విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలషిప్లను విడుదల చేసేలాగా దీవించాలని వినాయకుడిని వేడుకోవడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వాలు మారిన విద్యార్థుల గోసలుమారడం లేదని,ఆరు పథకాల పేరిట రాష్ట్రాన్ని ఆగం చేసిండు ఈ ముఖ్యమంత్రి అని మండిపడ్డారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్స్ మరియు స్కాలర్షిప్లను విడుదల చేయకుండా కాలక్షేపం గడుపుతున్నాడు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని విద్యార్థులకు రావలసిన ఫీజులను 8300 కోట్లను పెండింగ్ లో పెట్టింది.తద్వారా విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లాలంటే కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విదార్థుల దగ్గరి నుండి వసూలు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.హాస్టల్లో కనీసం మౌలిక వసతులు లేకుండా విద్యార్థులు అనారోగ్యానికి గురై చనిపోతున్న ఈ ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా బాధాకరమని అన్నారు.పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్ లో వసతులు సరిగా లేని కారణంగా అద్దె భవనంలో విద్యార్థులు ఇరుకిరుకు గదుల్లో తీవ్ర ఇబ్బందులకుగురవుతున్నారు మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచలేదని తద్వారా నాణ్యమైన భోజనం అందడం లేదని దీనికి ప్రభుత్వ వైఫల్యం మే కారణమని ఆరోపించారు.తదితర పరిసరాల్లో ఉన్న ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ గురుకులాల్లో టీచింగ్-నాన్ టీచింగ్ సిబ్బంది లేని కారణంగా విద్యార్థులే చదువుకోవాల్సిన దౌర్భాగ్యమైన స్థితికి దిగజార్చింది దీనితోపాటు గురుకుల లో నిత్య కృత్యంగా మారిన ఫుడ్ పాయిజన్ లను అరికట్టలేక పోయింది.అధికారులు మంత్రులు పేపర్ల ప్రకటనలకే తప్ప సమస్య పరిష్కారం జరిగిన దాఖలాలు లేవని ఎద్దేవాచేశారు. మత్తు మాదకద్రవ్యాలు గంజాయి విచ్చలవిడిగా పాఠశాలలో కళాశాలల కేంద్రంగా పెరిగిపోతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులను పట్టించుకునే బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.అదేవిధంగా సకాలంలో ఫీజులు అందని కారణంగా కొన్ని ప్రైవేటు కళాశాలలో డిగ్రీ కళాశాలలో మూసివేసిన వైనం చోద్యం చూస్తుంది ఈ ప్రభుత్వం. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి వెంటనే మొండి బకాయలను విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై అధికారులు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు విద్యను పూర్తిగా వ్యాపారంగా మారుస్తున్న యాజమాన్యాలపై చట్టరిత్య చర్యలు తీసుకొని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మంత్రులు ఎమ్మెల్యేలు రాష్ట్ర ముఖ్యమంత్రి విషయాలన్నిటిపై చర్చించి నిర్ణయాలు తీసుకుని విద్యా సంస్థలను విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని పెద్దపల్లిలో కొలువుదీరిన గణనాథునికి విన్నపించుకున్నారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బామాండ్ల నందు,జోనల్ ఇంచార్జి చిప్ప యోగేష్, నగర సంయుక్త కార్యదర్శి వంశీ పాల్గొన్నారు.

